సంపుటి-1, సంచిక-4
15వ శాసనసభ
12వ సమావేశము

వెల : రూ.17-00
ఫిబ్రవరి 8, 2024
గురువారం
(శక సంవత్సరము-1945
పుష్య బహుళ-13)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.14లకు) (COMMENCEMENT OF THE HOUSE)	.....	1
2.	సభా సమక్షంలో ఉంచిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE)	.....	1 – 4
3.	ప్రభుత్వ బిల్లులు (GOVERNMENT BILLS)	.....	4 – 9
4.	బడ్జెట్ పై చర్చ (DISCUSSION ON BUDGET)	.....	10 – 30
5.	2023-2024 కోసం రెండో బ్యాచ్ ఖర్చుల అనుబంధ అంచనాలు (SECOND BATCH OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2023-2024)	.....	31
6.	2024-2025 వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్) (ఓట్ ఆన్ అకౌంట్) (ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) (VOTE ON ACCOUNT) FOR 2024-2025)	.....	31 – 36
7.	గణాంకాల పట్టిక (STATISTICS)	.....	36 – 37
8.	సభ నిరవధిక వాయిదా (మ.02.05గం.లకు) (SINE DIE)	.....	37

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి

శాసనమండలి సచివాలయ అధికారులు

సెక్రటరీ జనరల్	:	డా.పి.పి.కె.రామాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె.రాజ కుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాధం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్.ఇందిరా కుమారి
		శ్రీ డి.వి.రమణయ్య
		శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ బబ్బూరి వెంకటకృష్ణ

***

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం, ఫిబ్రవరి 8, 2024

(సభ ఉ.9.14 ని.లకు ప్రారంభమైనది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం గురించి డా.డోలాశ్రీబాల వీరాంజనేయస్వామి తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి (DR.DOLA SRI BALA VEERANJANEYA SWAMY)(కొండేపి) (మైకు లేకుండా)ః సార్, శాసనసభకు ఇది చివరి రోజు. ఈరోజైనా వాయిదా తీర్మానం అనుమతించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు)

సభా సమక్షంలో ఉంచిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE)

MR.SPEAKER: All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. Sri Buggana Rajendranath, Minister for Finance, Planning, Legislative Affairs & Commercial Taxes to lay on the Table of the House the copies of the following Notifications of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, as required under section 166 of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017:

1	G.O.Ms.No.505, Revenue (CT) Department, dt.25.10.2023
2	G.O.Ms.No.519, Revenue (CT) Department, dt.03.11.2023
3	G.O.Ms.No.520, Revenue (CT) Department, dt.06.11.2023
4	G.O.Ms.No.521, Revenue (CT) Department, dt.07.11.2023
5	G.O.Ms.No.522, Revenue (CT) Department, dt.07.11.2023
6	G.O.Ms.No.523, Revenue (CT) Department, dt.07.11.2023
7	G.O.Ms.No.524, Revenue (CT) Department, dt.08.11.2023
8	G.O.Ms.No.525, Revenue (CT) Department, dt.08.11.2023
9	G.O.Ms.No.526, Revenue (CT) Department, dt.08.11.2023
10	G.O.Ms.No.531, Revenue (CT) Department, dt.10.11.2023
11	G.O.Ms.No.536, Revenue (CT) Department, dt.14.11.2023
12	G.O.Ms.No.537, Revenue (CT) Department, dt.14.11.2023
13	G.O.Ms.No.538, Revenue (CT) Department, dt.14.11.2023
14	G.O.Ms.No.543, Revenue (CT) Department, dt.14.11.2023
15	G.O.Ms.No.550, Revenue (CT) Department, dt.16.11.2023
16	G.O.Ms.No.551, Revenue (CT) Department, dt.16.11.2023

17	G.O.Ms.No.553, Revenue (CT) Department, dt.16.11.2023
18	G.O.Ms.No.561, Revenue (CT) Department, dt.24.11.2023
19	G.O.Ms.No.563, Revenue (CT) Department, dt.24.11.2023
20	G.O.Ms.No.02, Revenue (CT) Department, dt.03.01.2024
21	G.O.Ms.No.08, Revenue (CT) Department, dt.10.01.2024
22	G.O.Ms.No.19, Revenue (CT) Department, dt.19.01.2024
23	G.O.Ms.No.20, Revenue (CT) Department, dt.19.01.2024

2. Sri Buggana Rajendranath, Minister for Finance, Planning, Legislative Affairs & Commercial Taxes to lay on the Table of the House the copies of the following reports of Comptroller and Auditor General of India, as required under Article 151(2) of the Constitution of India.
   a. Finance Accounts (Volume I&II) for the Year 2022-2023.
   b. Appropriation Accounts for the Year 2022-2023.
   c. Compliance Audit Report on Poola Subbaiah Veligonda Project for the year ended March, 2021 (Report No.4 of 2023) (Department of Water Resources).

3. Sri Buggana Rajendranath, Minister for Finance, Planning, Legislative Affairs & Commercial Taxes to lay on the Table of the House the copies of:

   a. Statement on Quarterly Review of the trends in receipts and expenditure in relation to the budget at the end of the second and third quarters of Financial Year 2023-2024, as required under section 11(1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.
   b. Action Taken Report on the Recommendations of the Fourth State Finance Commission, as required under section 241(2) of the Andhra Pradesh Panchayat Raj Act, 1994.
   c. 2nd Annual Report of Andhra Pradesh State Financial Services Corporation Limited for the Year 2021-2022, as required under section 395 of the Companies Act, 2013.

4. Sri Ambati Rambabu, Minister for Water Resources to lay on the Table of the House the copies of 1st to 24th Annual Reports of Andhra Pradesh Water Resources Development Corporation for the Years 1997-1998 to 2020-2021, along with reasons for delay, as required under section 46(4) of the Andhra Pradesh Water Resources Development Corporation Act,1997.

5. Sri Gudivada Amarnath, Minister for Industries, Infrastructure, Investment & Commerce, Information Technology to lay on the Table of the House the copies of:

   a. 13th & 14th Annual Reports of Vizag Apparel Park for Export for the Years 2016-17 & 2017-18, along with reasons for delay, as required under sections 394 & 395 of the Companies Act, 2013.
   b. 3rd and 4th Annual Reports of NICDIT Krishnapatnam Industrial City Development Limited for the Years 2020-2021 & 2021-2022, as required under section 394 of the Companies Act, 2013.
   c. 2nd and 3rd Annual Reports of Andhra Pradesh Airports Development Corporation Limited for the Years 2016-2017 & 2017-2018, along with

reasons for delay, as required under sections 394 and 395 of the Companies Act, 2013.

6. Smt.K.V. Usha Shricharan, Minister for Women, Children, Differently Abled and Senior Citizens Welfare to lay on the Table of the House a copy of the Notification issued in G.O.Rt.No.2, Department for Women, Children, Differently Abled and Senior Citizens (Prog.I), dated 06.01.2024, as required under section 2(2) of Andhra Pradesh Essential Services Maintenance Act,1971.

7. Sri Jogi Ramesh, Minister for Housing to lay on the Table of the House the copies of 36th, 37th, 38th & 39th Annual Reports of Andhra Pradesh State Housing Corporation Limited for the Years 2014-2015, 2015-2016, 2016-2017 & 2017-2018, along with reasons for delay, as required under section 394(2) of the Companies Act, 2013.

8. Dr.Merugu Nagarajuna, Minister for Social Welfare to lay on the Table of the House a copy of 45th Annual Report & Accounts of Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the Year 2016-2017, along with reasons for delay, as required under section 619-A(3) of the Companies Act, 1956.

9. Sri Karumuri Venkata Nageswara Rao, Minister for Consumer Affairs, Food and Civil Supplies to lay on the Table of the House the copies of the following Annual reports, as required under section 395 of the Companies Act, 2013:

    a. 45th & 46th Annual Reports of Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the Years 2019-2020 & 2020-2021.
    b. 38th, 39th & 40th Annual Reports of Andhra Pradesh State Essential Commodities Corporation Limited for the Years 2018-2019, 2019-2020 & 2020-2021.

10. Dr.Audimulapu Suresh, Minister for Municipal Administration & Urban Development to lay on the Table of the House a copy of 7th Annual Report of Andhra Pradesh Township and Infrastructure Development Corporation Limited for the Year 2022-2023, as required under section 394(2) of the Companies Act, 2013.

11. Dr.Peddireddi Ramachandra Reddy, Minister for Energy, Forests, Environment, Science & Technology to lay on the Table of the House the copies of following Regulations of Andhra Pradesh Electricity Regulatory Commission, as required under section 182 of the Electricity Act, 2003:

    a. Fourth Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Terms and Conditions for Determination of Tariff for Wheeling and Retail Sale of Electricity) Regulation, 2005 (Regaulation 2 of 2023).
    b. Fourth Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Licensees' Standards of Performance) Regulation, 2004 (Regulation No.7 of 2004) (Regulation No.3 of 2023).

c. Second Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Fees) Regulation, 2005 (Regulation 5 of 2023).
d. First Amendment to APERC Renewable Power Purchase Obligation (Compliance by Purchase of Renewable Energy/Renewable Energy Certificates) Regulations, 2022 (Regulation 6 of 2023).
e. Second Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Terms and Conditions for Determination of Transmission Tariff) Regulation, 2005 (Regulation No.5 of 2005) (Regulation 7 of 2023).
f. Eighth Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Conduct of Business) Regulations, 1999 (Regulation No 2 of 1999) (Regulation No.8 of 2023).
g. First Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission Compensation to Victims of Electrical Accidents Regulation, 2017 (Regulation No 2 of 2017) (Regulation No.09 of 2023).

12. Sri K.Narayana Swamy, Deputy Chief Minister (Excise) to lay on the Table of the House the copies of 5th & 6th Annual Reports of Andhra Pradesh State Beverages Corporation Limited for the Years 2019-2020 and 2020-2021, as required under section 394(2) of the Companies Act, 2013.

(టీడీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి దిశ చట్టం ఎక్కడ – బై బై జగన్ అని రాసివున్న ప్లకార్డుని సభలో ప్రదర్శించారు)

MR.SPEAKER: Now, let us take up Government Bills.

ప్రభుత్వ బిల్లులు (GOVERNMENT BILLS):

1. THE ANDHRA PRADESH ELECTRICITY DUTY (AMENDMENT) BILL, 2024

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion on behalf of Minister for Energy, Environment, Forest, Science & Technology for leave to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) ON BEHALF OF MINISTER FOR ENERGY, ENVIRONMENT, FOREST, SCIENCE & TECHNOLOGY: Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion on behalf of Minister for Energy, Environment, Forest, Science & Technology for taking into consideration The Andhra Pradesh Special Security Group Bill, 2023.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) ON BEHALF OF MINISTER FOR ENERGY, ENVIRONMENT, FOREST, SCIENCE & TECHNOLOGY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Special Electricity Duty (Amendment) Bill, 2024, be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the Minister shall explain the salient features of the Bill.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఒరిజినల్‌గా Andhra Pradesh Electricity Duty Act,1939 ప్రకారంగా electricity duty విధించడానికి ప్రభుత్వానికి హక్కు కలిగించడం జరిగింది. ఎవరైతే విద్యుత్ కొనుగోలు చేస్తున్నారో రైల్వేస్, కేంద్రప్రభుత్వం తప్ప మిగతా అన్ని కేటగిరీల మీద విధించడానికి అప్పటి చట్టం అనుమతిచ్చింది. అయితే 01.12.1993 నుండి యూనిట్‌కి ఆరుపైసల ప్రకారంగా డ్యూటీ విధించడం జరిగింది. తరవాత 28 సంవత్సరాలవరకు అదే ఆరు పైసలు కొనసాగింది. అయితే ఈ చట్టంలో ఉన్న లైసెన్సీ అనే పదానికి నిర్వచనం ఏమిటంటే బ్రిటీష్ కాలంనాటి Electricity Act, 1910 ప్రకారంగా ఉంది. అప్పటికే వంద సంవత్సరాలు అయింది కాబట్టి దానిని 2003లో రిపీల్ చేయడం జరిగింది. 2020లో మన ప్రభుత్వం ఈ సభలో Electricity Duty Act, 2020 చట్టం చేయడం జరిగింది. ఆ చట్టం తేది.26.08.2021 నుండి పబ్లిష్ కావడం జరిగింది. ఆరుపైసలు అనేది ఎప్పుడో 1993కి సంబంధించినది. ఈ మధ్య కాలంలో విద్యుచ్ఛక్తి తయారీ ఖర్చు, డిస్ట్రిబ్యూషన్ ఖర్చులు చాలా పెరిగాయి కాబట్టి రాష్ట్రం కూడా దేశంలోని ఇతర రాష్ట్రాలకు అంటే గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలకు అనుగుణంగా G.O.Ms.No.7, dt.08.04.2022 ప్రకారం యూనిట్ కాస్ట్ ఆరుపైసల నుండి రూపాయికి పెంచారు. అయితే కేవలం కమర్షియల్, ఇండస్ట్రీస్‌కు మాత్రమే ఒక రూపాయికి పెంచుతున్నాం. వ్యవసాయదారులకు గానీ, ఇళ్లకు గానీ పెంచడం లేదు

ఉ.9.20

అయితే ఇప్పటి అమెండ్‌మెంట్ ఏమిటంటే, Electricity Duty Amendment Act, 2020 లో (Act No.10, 2021) section 1లో sub section 2లో కొత్తగా it shall be deemed to have come into force on the date of publication of the Act in the Andhra Pradesh desired

dated 26th August, 2021. తేది.26.08.2021 చట్టం చేయబడినప్పటి నుండి it will come into force is the amendment that we are requesting. విద్యుదుత్పత్తి సంస్థలు, సరఫరా సంస్థలు విపరీతమైన ఇబ్బందుల్లో ఉన్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలలో విద్యుత్ సంస్థలు తయారు చేసేందుకు ఎంత ఖర్చవుతుంది, డిస్ట్రిబ్యూషన్ చేసేందుకు ఎంత ఖర్చవుతుంది, రేట్లు ఏవిధంగా ఉన్నాయో చూసిన తరవాత రేషనలైజ్ చేసిన తరవాత 1910లో ఉన్న పురాతన చట్టాన్ని 2003లో రిపీల్ చేయడం, 1993లో ఎలక్ట్రిసిటీ డ్యూటీ 6పైసలు ఉన్నదానిని రూపాయికి పెంచేందుకు ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడమైంది.

(మద్యపాన నిషేధం ఎక్కడ – బై బై జగన్, నిరుద్యోగులను మోసం చేసిన జగన్ – బై బై జగన్, ప్రతి జనవరి జాబ్ కాలెండర్ అని మోసం చేసిన జగన్, మహిళల మాంగల్యాలు తాకట్టు పెట్టిన జగన్ అంటూ పోడియం వద్ద ఉన్న సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024, be taken into consideration."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

"The motion is carried and Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion on behalf of Minister for Energy, Environment, Forest, Science & Technology for passing the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) ON BEHALF OF MINISTER FOR ENERGY, ENVIRONMENT, FOREST, SCIENCE & TECHNOLOGY: Sir, I beg to move:

“That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024, be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024, be passed."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Passed.

(నిరుద్యోగ భృతి రద్దు చేసిన జగన్, యువతను మోసం చేసిన జగన్, గంజాయి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన జగన్ – బై బై జగన్)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఎంత అన్యాయం? ఇక్కడ జరుగుతున్న బిజినెస్ ఏమిటి, వారు మాట్లాడేదేమిటి? కేవలం గొంతు ఉంది కదా అని మాట్లాడుతున్నారు వారు, గంజాయి ఏమిటి, రాష్ట్రమేమిటి ఏమన్నా సంబంధం ఉందా? మాట మాట్లాడితే గంజాయి అంటున్నారు. గంజాయి పండించడం, గంజాయి తీసుకోవడం వారికేమైనా అలవాటు ఉందేమో? ఏం సంబంధముంది? పోలీసు రికార్డులు చూడమనండి అధ్యక్షా. దేశవ్యాప్తంగా ఈమధ్యనే ప్రధానమంత్రిగారు అన్ని రాష్ట్రాల పోలీసు అధికారులతో కాన్ఫరెన్స్ జరిపారు. గంజాయి, ఇతర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టేకప్ చేసిన విధానాలు one of the best అని చెప్పారు. వాటిని చదవమనండి. ఇక్కడ ఇంత అన్యాయంగా, అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. కేవలం గొంతు ఉంది, మీ మైక్ దగ్గరగా ఉందని బాధ్యత లేకుండా అరుస్తున్నారు. అన్యాయం అధ్యక్షా.

MR. SPEAKER: Please sit down.

(మహిళలను మోసం చేసిన దిశ చట్టం ఎక్కడ, మద్యపాన నిషేధం అంటూ మహిళలను మోసం చేసిన జగన్ అంటూ పోడియం మీద ఉన్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

2. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2024

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations & Stamps to move the motion on behalf of Minister for Education for leave to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024.

SRI DHARMANA PRASADARAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS & STAMPS) ON BEHALF OF MINISTER FOR EDUCATION: Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations & Stamps to move the motion on behalf of Minister for Education for taking into consideration The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024.

SRI DHARMANA PRASADARAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS & STAMPS) ON BEHALF OF MINISTER FOR EDUCATION: Sir, I beg to move:

“That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024, be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024, be taken into consideration."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause1, Enacting Formula and Long Title

Please say ‘aye’

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

"The motion is carried and Clause 2, Clause1, Enacting Formula and Long Title form part of the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations & Stamps to move the motion on behalf of Minister for Education for passing the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024.

SRI DHARMANA PRASADARAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS & STAMPS) ON BEHALF OF MINISTER FOR EDUCATION: Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024, be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024, be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

MR.SPEAKER: Now, the House is adjourned for Tea Break.

(The House then adjourned at 09:25 AM)

మ.12.30

(తేనీటి విరామానంతరం సభ మ.12.30ని.లకు తిరిగి ప్రారంభమైంది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

MR.DEPUTY SPEAKER: I request the Minister for Finance to move the motion.

"That the Government be granted a sum not exceeding Rs.88,215,80,63,000/- in advance in respect of the essential expenditure for a part of the Financial Year 2024-25 as per the Heads of Demands shown in the Notice dated 7th February, 2024."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 88,215,80,63,000/- in advance in respect of the essential expenditure for a part of the Financial Year 2024-25 as per the Heads of Demands shown in the Notice dated 7th February, 2024."

బడ్జెట్ పై చర్చ (DISCUSSION ON BUDGET):

MR.DEPUTY SPEAKER: Motion moved. Budget discussion, Sri K.Dharmasri

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు నా నమస్సుమాంజలి. రానున్న నాలుగు నెలల కాలానికి ఆర్థికశాఖ మంత్రి గారు నిన్న సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సుమారు ₹88,215కోట్లకు పైగా వివిధ రంగాలకు కేటాయించబడిన అంచనా వ్యయాలు చూపించారు. ఇది సప్తరంగాల సభా వెల్లువ, శద్ధతరంగాల ప్రజా బడ్జెట్ అధ్యక్షా. ఆర్థికశాఖ మంత్రి గారు తన మనసున తొడిగిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రజా దర్పణానికి, ప్రజాస్వామ్యరంగానికి రియల్ సబ్జెక్ట్. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే కేవలం గ్రాఫిక్ బొమ్మతో డుమ్మా కొట్టించినట్టు కనిపిస్తోంది. ఇది అలాంటి ప్రభుత్వం కాదనీ, గాలి మాటలతో మేడలు కట్టే ప్రభుత్వం కాదనీ, మన ఆర్థికశాఖ మంత్రి గారు నిరూపించారు.

ఆర్థికశాఖ మంత్రి గారు నిన్న ఈ సభలో కేవలం బడ్జెట్ ప్రసంగాన్ని చదివి వెళ్లిపోవడంతోనే సరిపెట్టలేదు. తాను చదివిన దానికి అర్థాన్ని, పరమార్థాన్ని, యథార్థాన్ని తేటతెల్లం చేశారు. ఏవిధంగా బడ్జెట్ కేటాయింపు చేయాలి, ఏయే రంగాలకు ఎంతెంత కేటాయిస్తే రాష్ట్రం, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందగలదని ప్రపంచ ఆర్థికనిపుణులు అభిప్రాయపడ్డారో అదేరీతిలో, అనే నీతితో రూపొందించబడింది. అటువంటి స్థితి, పరిస్థితి ఈ బడ్జెట్‌లో గమనించాం. గత ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి బుడగలు, నీటిమీద రాతలుగా ఉండేవే తప్ప కార్యాచరణలో ముందడుగు పడే పరిస్థితులు ఉండేవి కావని స్పష్టంగా చూశాం.

ఏ దేశం, రాష్ట్రం అయినా సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలకు ఉంటుంది. ఆ దిశగా అడుగులు వేసిన ఏకైక ప్రభుత్వం, ఆ దిశగా ఆలోచిస్తున్న ఏకైక నాయకత్వం, ఆ దిశగా ఆలోచిస్తున్న ప్రజాప్రతినిధుల తాలుకు మనస్తత్వం కొట్టొచ్చినట్లు ఈ ప్రభుత్వంలో కనిపిస్తోంది. అలా కనిపించేది, వినిపించేది జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని చెప్పక తప్పదు.

విద్య, వైద్యం, వ్యవసాయరంగానికి ప్రభుత్వం చేయూతనిస్తే రాష్ట్రం స్వయంసంమృద్ధి దిశగా పయనించడంతోపాటు ఆనందంగా శయనించడం కూడా కనిపిస్తుంటుంది. అలా అనిపిస్తుంటుంది, వినిపిస్తుంటుంది. గత ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగాలను విస్మరించిన కారణంగానే ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిపోయింది. విద్య మిథ్యకే పరిమితం అయిపోయింది. అక్షరాస్యత సాధనలో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే వెనుకబడి 30వస్థానంలో ఉన్నాం.

తమ పిల్లల్ని చదివించుకునే శక్తిలేని వేలాది కుటుంబాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన 3648 కిలోమీటర్ల పాదయాత్రలో ఆ కుటుంబాలను చూశారు. ఆయన పాదయాత్ర చేస్తుంటే వెనుక జయహో జగనన్న అనే నినాదాలతో చిన్నపిల్లలు కూడా పరిగెడుతూ ముందుకు వస్తుంటే చూసి అయ్యో చిన్నపిల్లలు చదువులు మానేసి ఎందుకు వస్తున్నారు? ఉన్నతవర్గాలకు చెందినవారి పిల్లలు సూటు, బూటు వేసుకుని బడికి వెళుతున్న వైనాన్ని ఒక వైపు చూసి, చిరిగిపోయిన బట్టలతో, హోటల్‌లో మిగిలిపోయిన అన్నం తింటూ, కేవలం తిండికే పరిమితమై రోడ్డు పక్కన తిండికోసం వెంపర్లాడుతున్న పిల్లల స్థితిగతులను బాగా ఆకలింపు చేసుకున్నారు.

కాబట్టే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలనుకున్నారు. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ఏ ప్రభుత్వానికైనా ప్రజాదరణ ఉంటుంది. ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఆ ప్రభుత్వానికి అర్థం, పరమార్థం ఉంటుందని ఆరోజు ఆయన పాదయాత్రలోనే చవిచూశారు కాబట్టే విద్యారంగంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళ్లింది కాబట్టే ఈ రోజు రాష్ట్రం స్వయంసమృద్ధి సాధించగలుగుతోంది, స్వతంత్రంగా ఎదగగలుగుతుంది, స్వతంత్రంగా సమాజంలో ఒదగగలుగుతుంది. ఈ స్థితికి చేరుకోలేని ఎన్నో దేశాలు ప్రపంచంలో ఉన్నాయి. మన దేశంలోని కొన్ని రాష్ట్రాలు విద్య, వైద్యం, వ్యవసాయరంగానికి సముచిత స్థానం ఇవ్వలేక ఆశించిన మేరకు స్వయంసమృద్ధి సాధించలేని పరిస్థితులు చాలా రాష్ట్రాల్లో కనిపిస్తున్నాయి. ఆ కారణంగానే ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మార్చిన పరిస్థితి తెలుగుదేశం ప్రభుత్వంలో కనిపించింది. విద్యను మిథ్యగా మార్చిన పరిస్థితి కనిపించింది. కనీసం పేదవానికి ఎటువంటి సాయం చేయలేని విధంగా వైద్యరంగం తయారయింది. ఆ కారణంగా వైద్యం పేదవానికి అందని నైవేద్యంగా మారిపోయింది. వ్యవసాయరంగం చూస్తే పేరులోనే సాయం ఉంటుంది కానీ ఆ వ్యవసాయ రంగానికి సాయం చేసిన దాఖలాలు గత ప్రభుత్వంలో కనిపించలేదు. అన్నీ రంగాలు నిర్వీర్యమై పోయాయి. విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు ఏ ప్రభుత్వాలైనా ప్రాధాన్యత ఇవ్వకపోతే ఆ రాష్ట్రం అధోగతి పాలైపోయినట్లే లెక్క. ఇటువంటి పరిస్థితులన్నీ ఈ సభానాయకుడు గమనించారు కాబట్టే ఈ ప్రభుత్వం ఏర్పాటైన తరవాత వారానికి రెండు సార్లు విద్య, వ్యవసాయ శాఖాధికారులతో సమీక్షాసమావేశాలు జరిపారు. నేను చెప్పే ఈ మాటలు కొందరు అధికారులు వింటుంటారు, చూస్తుంటారు వారికి తెలుసు. ఈ విధంగా ఏ ప్రభుత్వాలన్నా చేశాయేమో ఆలోచించుకోవాలని తమద్వారా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం విద్య, వైద్యరంగాల్లో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. హెల్త్, వెల్త్‌తోపాటు అక్షరాస్యత సాధనలో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే వెనుకబడి 30వస్థానంలో ఉన్న రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకువచ్చారు.

మొదటి స్థానానికి తీసుకువచ్చారంటే గత ఐదు సంవత్సరాలు ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలే దీనికి కొలమానం. ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారి అభిమానం అని చెప్పక తప్పదు. కానీ ఈరోజు సభా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారి సారథ్యంలో జీడీపీలో మూడవ స్థానం, విద్యారంగంలో

మొదటి స్థానంలో, వైద్యరంగంలో నాల్గవ స్థానంలో, వ్యవసాయరంగంలో రెండవ స్థానంలో, దేశంలో ఉన్నత స్థాయికి చేరుకుందంటే అది పాలకుడి నైజం, జగన్మోహన్‌రెడ్డి గారి తాలూకు విజం, ఈ ప్రభుత్వం రిజం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు చేయూతనివ్వడం వలన రాష్ట్రం స్వయంసమృద్ధి సాధించబడినట్లు నిన్నటి సభలో గణాంకాలతో సహా గౌరవ ఆర్థికశాఖ మంత్రి గారు వివరంగా చెప్పారు. ముఖ్యమంత్రి గారి లక్ష్యం, కలలను సాకారం చేసుకునే దిశగా ఉన్నట్లు నిన్న సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ గణాంకాలను చూచి చెప్పవచ్చు. ₹88,215కోట్లకు పైగా ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ చూసిన తరవాత సుపరిపాలన ఆంధ్రావనిగా, సామర్థ్య, మహిళారాణుల, సంక్షేమ, అన్నపూర్ణ, సంపూర్ణ, భూభద్ర ఆంధ్రావనిగా, సప్తస్వరాల, స్వరాగాల, సంగీత సామరస్య, సస్యశ్యామల సువర్ణపాలన అందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వ బడ్జెట్‌ను రూపొందించారు.

మ.12.40

అధ్యక్షా, ప్రతి సభ్యుడు ఈ బడ్జెట్‌ను సమర్థించవలసిన అవసరం ఉంది. గత నాలుగు సంవత్సరాలలో మన రాష్ట్రం వ్యవసాయరంగానికి ₹88.215కోట్లు కేటాయించింది. విద్యకు ₹33,898కోట్లు, గ్రామీణాభివృద్ధికి ₹17,800కోట్లు, పట్టణాభివృద్ధికి ₹9,500కోట్లు, వ్యవసాయరంగానికి ₹14,386కోట్లు, ఇరిగేషన్‌కి ₹12,036కోట్లు ప్రతిపాదించారు. ఉత్తరాంధ్ర బాగా వెనుకబడిన ప్రాంతం. స్పీకర్‌గారు, డెప్యూటీ స్పీకర్‌గారు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందినవారు. ఆర్థిక మంత్రి ఉత్తరాంధ్రకి పనులు చేసినా కూడా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులో కొంచెం కలిపితే బాగుంటుందని నా సలహా. ఈ విషయం ఆర్థిక మంత్రిగారిని గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఉత్తరాంధ్ర సంక్షేమంలో భాగంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తే ఉత్తరాంధ్రలో ఏడు లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. దీనికి Vote On Account Budget కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షేమానికి సంబంధించి కేటాయించిన ₹44,000కోట్లలో, బీసీ సంక్షేమానికి ₹29,000కోట్లు, ఎస్సీ సంక్షేమానికి ₹9,296కోట్లు, ఎస్టీ సంక్షేమానికి ₹4,133కోట్లు, మైనారిటీ సంక్షేమానికి ₹2,244కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులు కేవలం అంకెలకే పరిమితం కాదు, వాస్తవానికి అనుగుణంగా ఉన్నాయి. ఈ బడ్జెటులో ముఖ్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సభలో ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను మనమందరం ఆమోదించక తప్పదు.

₹2,43,000 మత్స్యకార కుటుంబాలకు చేపల వేట నిషేధకాలంలో ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ₹4,000 నుంచి ₹10,000 వరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం చాలా గొప్ప ఆలోచన. వర్షాకాలంలో అతివృష్టి, తుపానులు సంభవించినప్పడు నెల, రెండు నెలలు మత్స్యకారులు చేపలను పట్టుకోవడానికి వీలు పడదు. అలాంటి నిషేధకాలంలో ప్రతి కుటుంబానికి ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ₹4,000 నుంచి

₹10,000 వరకు పెంచారంటే ఎంతో ఉన్నతమైన గొప్ప భావజాలం కలిగి ఉంటేగానీ ఆ పని చేయరు. ఈ ఆలోచన ఎలా వచ్చిందంటే జగన్మోహన్ రెడ్డిగారు పాదయాత్ర చేసినప్పుడు గుడివాడ అమర్నాథ్‌గారు అక్కడ ఉన్న పరిస్థితులను, ఫోటోలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారులు విజయనగరం నుంచి శ్రీకాకుళం బీచ్‌కి వేళ్లే సమయంలో కుంభవృష్టి కురిసినప్పుడు అక్కడ ఉన్న మత్స్యకారులు పరుగు పరుగున వచ్చారు. శుభసంకల్పం సినిమాలో 'హరి పాదాన పుట్టావంటే గంగమ్మ' అనే పాట ఉంది. మత్స్యకారుల పరిస్థితులు ఏవిధంగా ఉంటాయో పాదయాత్రలో చూసిన తరవాత మిగతా వారు ఖాళీగా ఉంటే జాలీగా ఉంటారు. కానీ మత్స్యకారులు ఖాళీగా ఉంటున్నారు గానీ జాలీగా ఉండలేకపోతున్నారు.

ఏవైనా విపత్తులు సంభవిస్తే నష్టం ఎక్కువ జరుగుతుందని పాదయాత్రలో జగనన్నకు మదిలో గొప్ప ఆలోచన తట్టి మత్స్యకారులకు ఆర్థిక సహాయాన్ని ₹4000 నుంచి ₹10,000లకు పెంచారు. మా ప్రాంతం తీర ప్రాంతం కావున మత్స్యకారులందరు చేపల వేటకై పడవల మీద వెళతారు. నేను చెప్పే విషయం ప్రభుత్వానికి భారం కాదు. ఇది ఇవ్వడం నేరం కాదు, ఘోరం కాదు. ఎందుకంటే చేపల వేట దినదిన గండం కాబట్టి ఇది సమంజసం కూడా. చేపల వేటకు పడవలలో వెళే మత్స్యకారులకు ప్రభుత్వం లీటరు డీజిల్‌కు ఆరు రూపాయల నుంచి తొమ్మిది రూపాయల వరకు సబ్సిడీ ఇచ్చింది. ఏ ప్రభుత్వం ఈవిధంగా చేయలేదు. హఠాత్తుగా మరణిస్తే ఇచ్చే పరిహారాన్ని ₹5,00,000 నుంచి ₹10,00,000కు పెంచారు. ఇవన్నీ వాస్తవనికి అనుగుణంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా గణాంకాల రూపంలో ఇచ్చినవి, మాటలకు పరిమితం కాదు, చేతల్లో మన ప్రభుత్వం చూపించింది.

హౌసింగ్ గురించి ఇక చెప్పనక్కర్లేదు. గత ప్రభుత్వంలో కేవలం 4,63,000 ఇళ్లు ఇచ్చారు. ఇంటి పట్టాలను ఇవ్వలేదు. 2019 నుంచి ఇప్పటివరకు 30,63,615 ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే. అందుచేత పట్టాలు ఇచ్చిన వాళ్లందరూ మన చుట్టాలే కాబట్టి, పట్టాలు పొందిన వాళ్లు కూడా చెట్టపట్టాలేసుకుని జయహో జగనన్న అని నినాదాలు చేస్తున్నారు. జనరంజకమైన పాలన ఈ ఐదు సంవత్సరాల్లో మన ప్రభుత్వం చేసింది. మన ప్రభుత్వంలో ఒక్కొక్క ఇంటికి ₹1,80,000 ఇవ్వడంతోబాటు, జగనన్న కాలనీల్లో మౌలికసదుపాయాల కోసం ఒక్కో ఇంటిపై ₹6,90,000 భారం ప్రభుత్వంపై పడింది. ఒక్కో ఇంటి విలువ సుమారు ₹10,00,000 నుంచి ₹15,00,000 దాకా ఉంటుంది. గత ప్రభుత్వాలు ఇళ్లు ఇచ్చి ఉండవచ్చు గానీ మన ప్రభుత్వం ఊళ్లను ఇచ్చింది. మా చోడవరం నియోజకవర్గంలో సుమారు 110 లేఔట్లున్నాయి. ఈ విధంగా అన్ని నియోజకవర్గాల్లో లేఔట్లున్నాయి. ఈ పథకం కింద 22,00,000 ఇళ్లు కేటాయించగా ఇప్పటికే సుమారు తొమ్మిది లక్షల మంది ఇళ్లు కట్టుకున్నారు. మన రాష్ట్రంలో జగనన్న కాలనీ ఇళ్లల్లో 1,62,530 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యాదీవెనకు ప్రాధాన్యత ఇచ్చి ఫీజు రీయింబర్స్‌మెంటు వంద శాతం ఇవ్వడంతోబాటు వసతిదీవెన ద్వారా వాళ్లు చదువుకోడానికి ప్రోత్సాహం ఇచ్చి ఉత్సాహాన్ని కలిగించడం వలన వాళ్లల్లో ఉన్న నిరుత్సాహం పోయి వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు విదేశాలకు వెళ్లి చదువుకుంటున్నారు. వారి ఉన్నత ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా విద్యలో సంస్కరణలు తీసుకుని వచ్చాం. వసతిదీవెనకు ₹4,276కోట్లు ఖర్చు చేయగా 52 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరింది. ఈ ఆలోచనలన్నీ ఎవరో బ్యూరోక్రాట్స్ సలహాలివ్వడమో, అనుభవం ఉన్నవాళ్లు సలహాలివ్వడం కాదు. 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసినప్పుడు చదువుకోలేని పిల్లల హీనస్థితి, దీనస్థితిని అనుభవపూర్వకంగా అవగాహన చేసుకుని, అర్థం చేసుకున్నారు.

మ.12.50

వీరి కోసం ఏదైనా మంచి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తాయి. వారిని పైకి తీసుకెళ్ళవచ్చనే ఆలోచన చేశారు కాబట్టే వసతిదీవెన పెట్టారు. సంవత్సరం చివరలో చదవాలంటే అక్కడున్న సిబ్బంది కూడా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంటుంది, కాబట్టి వాళ్ళకి ఇబ్బంది లేకుండా సహాయం అందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించారు. కాబట్టే వసతిదీవెన ద్వారా సంవత్సరానికి రెండుసార్లు ₹10,000 చొప్పున ఇచ్చాం. ఇది వసతిదీవెనకు సంబంధించినది. ఇకపోతే, బీసీ సంక్షేమం గురించి చెప్పనక్కర్లేదు. గడచిన ప్రభుత్వం కానీ, అంతకు ముందున్న ప్రభుత్వాలు కానీ ₹71,740కోట్లు బీసీ సంక్షేమానికి ఖర్చుపెట్టిన దాఖలాలు లేవు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఏ ప్రభుత్వమూ సంక్షేమం కోసం ఇంత ఖర్చు పెట్టలేదు. కరోనాలాంటి విపత్తు వచ్చాక వాతావరణం కూడా అనుకూలంగా లేదు. ₹71వేల కోట్లు ఖర్చు చేసినా, సహజంగా అందులో ఎంతో కొంత మిస్‌యూజ్ అవుతుంది. కానీ అలా జరగకుండా, రూపాయి కరప్షన్ లేకుండా, వేరే ఆప్షన్ లేకుండా ₹71,740కోట్లు ఖర్చు పెట్టిన ఘనత మన ప్రభుత్వానిదని సగర్వంగా చెప్పగలుగుతున్నాం. అందుకే సంపన్న ఆంధ్రా కోసం 2023-2027 ఐదు సంవత్సరాలకు కొత్త ఏపీ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చాం. ఉదాహరణకు విశాఖపట్నంలో నిర్వహించిన సమ్మిట్‌లో ₹13,11,000కోట్ల ఒప్పందాలను కుదుర్చుకున్నామన్నది ఫ్యాక్ట్. వాళ్ళలాగా ₹30వేల కోట్లు, ₹60వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నామని డబ్బా కొట్టలేదు. అగ్రిమెంట్ ఇన్ రైటింగ్‌లో ₹13,11,000కోట్ల ఒప్పందాలను కుదుర్చుకున్నాం. పోర్టులకి సంబంధించిన లెక్కలు చూస్తే కొత్తగా వచ్చిన మచిలీపట్నం, మూల పేట, కాకినాడ, రామాయపట్నం.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ः డిస్కస్ చేయడానికి ఇంకా మెంబర్స్ ఉన్నారు.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)ः మూడు నిమిషాలు సర్. ఈ బడ్జెట్‌ని ఎందుకు ఆమోదించాలో తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ः మిగతా వారు కూడా చెబుతారు.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)ः అధ్యక్షా, నేను అన్నీ వివరించడం లేదు. డీబీటీ, మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయంసమృద్ధి సాధించడం కోసం సంస్కరణలు, మూడు వేల పెన్షన్ వంటివి ఎన్నో తీసుకొచ్చాం. అవన్నీ వివరించడానికి మూడు గంటల సమయమిచ్చినా సరిపోదు. కానీ మిగిలిన వారు చర్చించని సబ్జెక్టుల గురించి మాత్రమే నేను మాట్లాడుతున్నాను. నేను చెప్పేది ఫ్యాక్ట్. పోర్టుల గురించి చెప్పుకుంటే మా ప్రభుత్వం మచిలీపట్నం, మూలపేట, కాకినాడ, రామాయపట్నం పోర్టులను నిర్మించి ఆయా ప్రాంతాలలో దాదాపు 75వేల మందికి ఉపాధి కల్పించింది. ఇలాంటి గొప్ప విషయం ప్రజలు తెలియాలి. పోర్టుల గురించి మిగిలినవారు ప్రస్తావిస్తారో లేదో! మచిలీపట్నం గురించి మిగతా వారు చెబుతారు, కానీ మనవైపు ఉన్నవాటి గురించి కూడా మనం చెప్పుకోకపోతే ఎలా? రోడ్ల విషయానికి వస్తే గత ఐదు సంవత్సరాలలో ₹2,626కోట్లు ప్రధాన రోడ్లకు కేటాయించగా, అందులో ₹1,955కోట్లు ఖర్చు చేశాం. ఎన్‌డీబీ ద్వారా వచ్చిన ₹3,014కోట్లలో, రాష్ట్రంలో ₹1,243కోట్లు ఖర్చు చేశాం. అందులో ₹120కోట్లు మా చోడవరం నియోజకవర్గంలోని గంగవరం నుంచి నర్సీపట్నం వరకు ఖర్చు పెడుతున్నాం. కానీ అక్కడున్న కాంట్రాక్టర్ అలసత్వం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిన్న ఆర్థిక మంత్రిగారు చెప్పినట్లు డీబీటీ ద్వారా ₹2,56,000కోట్లు సంక్షేమానికి ఖర్చుపెట్టాం, నాన్-డీబీటీ ద్వారా ₹1,50,000కోట్లు ఖర్చుపెట్టాం. ఇవన్నీ కలిపి మూడున్నర లక్షల కోట్ల నుంచి నాలుగు లక్షల కోట్లే చూపించారు. కానీ అభివృద్ధిలో భాగంగా బిల్డింగులు, సచివాలయాలు నిర్మించాం, రోడ్లు వేశాం. దాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే దాదాపు ఐదు లక్షల కోట్లు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఖర్చు చేశాం. గడచిన ఐదేళ్ళలో అభివృద్ధి అంశాలతో సహా రాష్ట్రంలో ₹5,30,000 కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానిది.

(సభ్యులు బల్లలు చరిచారు)

మంత్రిగారు బడ్జెట్ సందర్భంగా మాట్లాడుతూ డీబీటీ, నాన్-డీబీటీకి మాత్రమే పరిమితమై వీటి గురించి ఎందుకు చెప్పలేదో అర్థం కాలేదు. ఇరిగేషన్ మంత్రిగారు కూడా ఈ కేటాయింపుల గురించి మాట్లాడలేదు. సమయమిస్తే ₹5,30,000కోట్ల గురించి గణాంకాలతో సహా వివరిస్తాను. అలసత్వం కాంట్రాక్టర్‌ది కానీ గవర్నమెంట్ మీద పడి ఏడిచే పరిస్థితులు ఉన్నాయి. చివరి అంశంగా మిగిలిన దేశాలు, రాష్ట్రాలతో పోల్చుకుంటే భగవంతుడు మనకిచ్చిన వరప్రసాదం అధిక మానవవనరులు. సహజవనరులు, మానవవనరులు రెండూ మన దగ్గర ఉన్నాయి. వాటిని ఎంత బాగా సద్వినియోగం చేసుకుంటే, ఆ ప్రాంతం, రాష్ట్రం, దేశం అంత అభివృద్ధి చెందుతుంది. మన మానవవనరుల సంపద అభివృద్ధి కోసం ఇంగ్లీషు మీడియం పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి తలంపు వచ్చింది. మన దగ్గర మానవవనరులు ఎక్కువ కాబట్టి వారిని ఎంత ప్రోత్సహిస్తే అంత బాగుంటుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఫస్ట్-కం-ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చారు. ఇలాంటి విజన్, ఐడియాలు ఎవరికీ రావు. ఈ వనరులు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. ఇతర రాష్ట్రాలలో వారికి పది మంది పిల్లలు ఉండాలంటే ఉంటారా!

పుడితే ఉంటారు కానీ పుట్టకపోతే ఉండరు కదా! కానీ మన రాష్ట్రంలో అలా కాదు. శాశ్వతమైన వనరుల సంపద ఉంది. సహజవనరులు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతం ఉంది. విశాఖపట్నంలోని సముద్రం విజయవాడకు రమ్మంటే వస్తుందా? రాదు కదా! రాష్ట్రంలో సహజవనరులు ఉన్నాయి. కాబట్టి ఆ రెండింటినీ ఉపయోగించుకుంటే బాగుంటుందని ఆలోచించి ఎన్నో బ్రహ్మాండమైన సంస్కరణలు తీసుకొచ్చారు కాబట్టే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రయారిటీ ప్రకారం, ఆర్థిక మంత్రిగారు గణాంకాలతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈ నాలుగు నెలలకు సంబంధించిన ఖర్చు ఎంతవుతుందో సమర్థనీయంగా ప్రకటించారు. కాబట్టి నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని పూర్తిగా ఆమోదిస్తూ, ఇరిగేషన్ విషయంలో ఉత్తరాంధ్రకు కొంచెం ప్రయారిటీ ఇవ్వాలని, దయచేసి ఇది కూడా నోట్ చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): హఫీజ్ ఖాన్ గారు.

శ్రీ అబ్దుల్ హఫీజ్ ఖాన్ (SRI ABDUL HAFEEZ KHAN) (కర్నూలు): అధ్యక్షా, ధన్యవాదాలు. ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అర్థికశాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్‌గారు విజయవంతంగా ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత ఐదు సంవత్సరాల నుంచి చాలా బ్రహ్మాండమైన బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ అవసరమైన చోట కేటాయింపులు చేస్తూ, సంస్కరణలు తీసుకొచ్చిన ప్రభుత్వం మనది. ఈ ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్‌లో కూడా విద్యకు పెద్దపీట వేస్తూ ₹33,898కోట్లు కేటాయించడం చాలా సంతోషకరం. హెల్త్‌కేర్‌కి ₹17,916కోట్లు కేటాయించడం అభినందనీయం. మిగతా కేటాయింపులను చూస్తే వ్యవసాయానికి ₹14,236కోట్లు, హౌసింగ్‌కి ₹7,062కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అండ్ ఫ్లడ్ కంట్రోల్‌కు ₹12,038కోట్లు, వెల్ఫేర్‌కు ₹44,668కోట్లు, బీసీ వెల్ఫేర్‌కు ₹29వేల కోట్లు, ఎస్సీ వెల్ఫేర్‌కు ₹9,291కోట్లు, ఎస్టీ వెల్ఫేర్‌కు ₹4,133కోట్లు, మైనారిటీ వెల్ఫేర్‌కు ₹2,242కోట్లు, రూరల్ డెవలప్‌మెంట్‌కు ₹17,816కోట్లు, ఇంధనశాఖకు ₹6,595కోట్లు, ఇండస్ట్రీస్ అండ్ మైనింగ్‌కు ₹2,611కోట్లు కేటాయించారు. మరీ ముఖ్యంగా ఈ ఐదు సంవత్సరాలలో రెండు path breaking initiatives, the greatest reforms that have been done by our government under the leadership of our Hon'ble Chief Minister Y.S.Jagan Mohan Reddy garu.

మ.1.00

అధ్యక్షా, భారతదేశమంతా మనవైపు చూసే విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి మౌలికసదుపాయాల కల్పనతోపాటు దాదాపు 15,000 సచివాలయాలను ఏర్పాటుచేశాం. వాటిలో 1,34,694 పర్మినెంట్ ఉద్యోగులను, 2,55457 వలంటీర్లను నియమించి దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించాం. భారతదేశంలో ఎక్కడా లేనటువంటి ఎంతో వెనుకబడిన ప్రాంతాలకు కూడా dedicated internet lines connect చేశాం. అటువంటి వ్యవస్థ అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే

ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, అభ్యున్నతి కోసం వారికి అంకితం చేశాం. దానికి మేమంతా గర్వపడుతున్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గ్రామ సచివాలయ వ్యవస్థ వలన కోట్లాది మంది ప్రజలలో మార్పు వచ్చి ఎటువంటి వివక్ష, అవినీతి లేకుండా కులం, మతం, పార్టీ చూడకుండా ప్రతి ఇంటికీ door delivery of Governance జరుగుతుంది. కొవిడ్ సమయంలో కూడా వారు అందించిన సేవలు చాలా గొప్పగా ఉన్నవని ప్రతిఒక్కరూ చెప్పారు. ప్రతి ఇంటికీ పది నుండి వంద సార్లు వరకూ తిరిగి డేటా సేకరించి వారికి అన్ని పథకాలు వర్తించే విధంగా సేవ చేసిన వలంటీర్లను గ్రామ, వార్డు కార్యదర్శులందరికీ ఈ సభ నుండి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఏ ప్రభుత్వంలోనైనా సంక్షేమం కొరకు డబ్బులు ఖర్చు చేస్తే లంచాలు తీసుకుంటూ ఎన్నో రకాలుగా అవినీతి జరుగుతుండేది. కానీ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు చరిత్రలో ఎవరూ చేయని విధంగా ₹2.53లక్షల కోట్లు నేరుగా ఒక్క రూపాయి కూడా లంచానికి తావులేకుండా లబ్ధిదారులకు చేరేలా చేయగలిగారని గర్వంగా తెలియజేసుకుంటున్నాను. ₹1,68,000కోట్లు నాన్-డీబీటీ ద్వారా ప్రజలకు అందించడం జరిగింది. దాని వలన ₹4,21,000కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారులకు చేరడంతో వారి జీవనశైలిలో మార్పు రావడం జరిగి వారు మంచి విద్య, వైద్యానికి దగ్గరయ్యారు. గృహాలు మంజూరు చేసి మౌలికసదుపాయాలు కల్పించారు. లేదంటే వారు ఎలా బ్రతకాలి, ఎలా ఉండాలి అనే ఎన్నో సమస్యల మధ్యలో ఉండేవారు. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నవరత్నాలను అమలుచేసి సంక్షేమ పథకాలు ఇవ్వడంవలన పేదలంతా ధైర్యంగా బ్రతకగలుగుతున్నారని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు విజనరీ అని చెప్పుకుంటారు. వారి హయాంలో Per Capita Income ₹1,54,000 ఉంటే ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వంలో ₹2,19,518కి పెరిగిందని గర్వంగా చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారి హయాంలో మొత్తం భారతదేశంలో Per Capita Income 18వ ర్యాంక్‌లో ఉంటే కేవలం ఈ ఐదు సంవత్సరాల కాలంలో 9వ ర్యాంక్‌కు తీసుకొచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రివర్యులదేనని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను. మనం Decentralised Governance, Districts creation, door delivery of Governance చేశాం. ప్రతి గడపగడపకు మన ఎమ్మెల్యేలు వెళ్లి వారికి కావలసిన సౌకర్యాలు, సదుపాయాలు, సంక్షేమం అందించే పనిచేశాం. రెవెన్యూ డివిజన్స్ క్రియేట్ చేశాం. Reorganisation of Police Sub-divisions చేశాం. New integrated Collectrate complexes కూడా నిర్మిస్తున్నాము.

అధ్యక్షా, the most important subject is education sector. The world is looking towards the State of Andhra Pradesh and witnessing the kind of reforms that our Hon'ble Chief Minister has brought in the education sector అని తెలియజేసుకుంటున్నాను.

గతంలో పేదవారు వారి పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివించలేకపోయేవారు. ఈరోజు పేదవారి పిల్లలంతా ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటున్నారంటే ఆ ఘనత మన గౌరవ ముఖ్యమంత్రిగారిదే. అలాగే నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలకు ₹7,163కోట్ల ఖర్చుతో మౌలికసదుపాయాలను కల్పించారు. మొదటి దశలో 15,700 పాఠశాలలను ఆధునీకరించి, మౌలికసదుపాయాలు కల్పించారు. రెండో దశలో 22,344 పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించి వాటిస్థాయిని పెంచే విధంగా మన ప్రభుత్వం అడుగులు వేస్తుంది. సీబీఎస్ఈ సిలబస్‌తోపాటు International Baccalaureate (ఐబీ) సిలబస్ కూడా తెచ్చి భారతదేశంలో ప్రతిఒక్కరూ చర్చించుకునే విధంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యారంగంలో అడుగులు వేస్తుందని గర్వంగా తెలియజేస్తున్నాను. ఇంగ్లీష్ మీడియంలో బోధించడమే కాకుండా ఇంగ్లీష్‌లో మాట్లాడడం, కమ్యూనికేషన్ స్కిల్స్ world class levelలో American slangలో ఉండాలని Test of English as a Foreign Language Certification కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే జరుగుతుందని నేను గర్వంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, Interactive flat panels 62,000 ఇప్పటికే పాఠశాలలో పెట్టాము. 9,52,925 పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేశాం. పాఠశాలల్లో పిల్లలకు భోజనం కల్పిస్తే బాగుంటుందని స్వయంగా ముఖ్యమంత్రిగారు దృష్టి పెట్టి జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టి ₹1,910 కోట్లు గోరుముద్ద పథకానికి ఖర్చు చేశారని తెలియజేస్తున్నాను. గతంలో చంద్రబాబునాయుడుగారి హయాంలో ఖర్చు చేసిన దానిని మన ప్రభుత్వం ఖర్చు చేసిన దానిని చూసుకుంటే వారి కన్నా మన ప్రభుత్వంలో నాలుగురెట్లు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం జరిగింది. జగనన్న విద్యాదీవెన, వసతిదీవెనలో దాదాపు ₹15,000కోట్లు ఖర్చు చేశాం. దాని వలన 52లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేదవర్గాలలో ఉన్న పిల్లలందరికీ మంచి విద్య అందించామని తెలియజేసుకుంటున్నాము.

అధ్యక్షా, గతంలో చంద్రబాబునాయుడుగారి హయాంలో డ్రాపౌట్ రేషియో 20శాతం ఉంటే ఈరోజు మన ప్రభుత్వం వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యల ఫలితంగా ఆర్థికంగా వారికి సహకారం అందించారు కాబట్టి డ్రాపౌట్ రేషియో 6.62శాతానికి తగ్గిందని గర్వంగా చెబుతున్నాను. అమ్మఒడి, జగనన్న విద్యాకానుక ద్వారా కూడా పేద ప్రజలందరికీ ఎంతో మేలు జరిగింది. మనము human capital investment చేయగలిగాము. రేపు రాబేయే తరానికి ఒక బ్రహ్మాండమైన అవకాశం ఇచ్చే విధంగా ప్రపంచవ్యాప్తంగా వారు ఎక్కడికైనా వెళ్లి ఉద్యోగం చేసుకునే విధంగా వారిని తయారుచేస్తున్నామని తెలుపుతున్నాను.

అధ్యక్షా, మన ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేసిందనే విషయం మీకు తెలిసినదే. అప్పుడు చంద్రబాబునాయుడుగారి హయాంలో 13లక్షల రోగులకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తే ఈరోజు 35లక్షల 91వేల మందికి అంటే మూడు రెట్లు ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందించాం. Almost 3 times more patients have been cured and treated in YSR Aarogyasri

Scheme. హెల్త్‌కేర్ ఉద్యోగులను పెంచడం జరిగింది. 17 మెడికల్ కాలేజీలను తేవడం జరిగింది. దానిలో పది మెడికల్ కాలేజీలు, పది ఆసుపత్రులు, నాలుగు ఇతర ఆసుపత్రులు, మూడు నర్సింగ్ కాలేజీలను ఇప్పటికే నిర్మించడం జరిగింది. పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ట్రైబల్ ఏరియాలలో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్నాయి. పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌ని బలోపేతం చేశాం. అక్కడ టెస్టింగ్స్, ట్యాబ్లెట్స్ అందుబాటులో ఉంచి ఎక్కువ మంది రోగులకు చికిత్స అందించేటట్లు చేశాం. ఫ్యామిలీ డాక్టర్‌ను తీసుకురావడం జరిగింది. 104, 108ని బలోపేతం చేశాం. ఈ ఐదు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు కొవిడ్ ఉన్నా కూడా ప్రతి పౌరున్ని తీసుకొచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో క్యాంపులు పెట్టి అన్ని టెస్టులు చేయించి వారి హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. మన గౌరవ ముఖ్యమంత్రిగారి వలనే జరిగింది. బ్రహ్మాండంగా ప్రతిఒక్కరిని వైద్యానికి దగ్గర చేశామని, ప్రివెంటివ్ కేర్ కూడా దగ్గర చేస్తున్నామని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

మ.01.10

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరిగింది. గతంలో చంద్రబాబునాయుడుగారు మహిళలను మోసం చేశారు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి ₹25,571కోట్లు సాయం అందించడం జరిగింది. సున్నావడ్డీ, చేయూత వంటి కార్యక్రమాలు చేశారు. హౌసింగ్‌కు సంబంధించి టీడీపీ హయాంలో నాలుగు లక్షల మందికి ఇళ్ళపట్టాలు ఇస్తే ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రిగారు 30లక్షల 65వేల మందికి ఇళ్ళపట్టాలు ఇవ్వడం జరిగింది. ఇళ్ళపట్టాలు ఇవ్వడమే కాకుండా 22లక్షల ఇళ్ళ నిర్మాణ పనులు ప్రస్తుతం వివిధ దశలలో జరుగుతున్నాయి. అందులో 9లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తై దాదాపు 1,62,538మంది జగనన్న కాలనీలలో నివాసం ఉంటున్నారు. అందుకోసం ₹32,909కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈవిధంగా ప్రతి రూపాయి సంక్షేమం, అభివృద్ధి కోసం మౌలికవసతుల కల్పన కోసం ఖర్చు చేయడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి దూరదృష్టి, విజన్ వల్లనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో ఉన్నాము. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కంటే మనం ముందున్నాము. గతంలో చంద్రబాబునాయుడుగారు పోర్టుల నిర్మాణ పనులు ఎందుకు చేపట్టలేదో రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. చంద్రబాబునాయుడుగారు సంపదను సృష్టిస్తామని చెప్పి మాటలకే పరిమితమయ్యారు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు చేసి చూపిస్తున్నారు. పోర్టుల నిర్మాణం చేస్తున్నాము. ఫిషింగ్ హార్బర్స్ నిర్మిస్తున్నాము, ఫార్మా హబ్‌ను తీసుకురాగలిగాము, సెజ్‌లను ఏర్పాటు చేస్తున్నాము, పెద్ద పరిశ్రమలను, ఎమ్ఎస్ఎమ్ఈలు ఈ ఐదు సంవత్సరాల కాలంలోనే తీసుకురాగలిగాము. Implementation of major industrial corridor projectsపై పూర్తి దృష్టిని పెట్టాము. వైజాగ్–చెన్నై, చెన్నై–బెంగళూరు కారిడార్లపై దృష్టి పెట్టాము. మరీ ముఖ్యంగా హైదరాబాద్ – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవ వల్లనే తీసుకురాగలిగాము. అలాగే major industries like Microsoft, Jindal, Reliance, Adani,

Laurus Synthesis, TCS, Infosys, Greenco Energy, Hero Motocorp, Ranstad, Yokohama, Grasim లాంటి ఎన్నో కంపెనీల వాళ్ళు గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఇక్కడున్న అవకాశాలను చూసి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. అలాగే కొత్తగా 65 ఐటీ కంపెనీలు వచ్చాయి. 2020లో 65000 ఎమ్ఎస్ఎమ్ఈ కంపెనీలు ఉంటే ప్రస్తుతం 7లక్షల ఎమ్ఎస్ఎమ్ఈలు ఏర్పాటై 27లక్షల 45వేలమందికి ఉద్యోగ భద్రత కల్పించగలిగారు. National Food Security Actలో కూడా మూడవస్థానం వచ్చింది, Most popular tourist destination లో కూడా మూడవస్థానం వచ్చింది. వైఎస్సార్ కడప వద్ద ₹450కోట్ల పెట్టుబడితో EMC (Electronic Manufacturing Cluster) లో 6,350 ఉద్యోగాలను క్రియేట్ చేశారు. 17 New electronic manufacturing companies తీసుకురాగలిగాము. 34,750 ఉద్యోగాలకు అవకాశం ఏర్పడింది. ₹7,832కోట్లు పెట్టుబడులు తీసుకురాగలిగాము. వైజాగ్‌లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ₹13లక్షల కోట్ల విలువ గల ఇన్వెస్ట్‌మెంట్లకు 386 అగ్రిమెంట్లు చేయడం జరిగింది. ఫలితంగా 6లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఒకవైపు వెల్ఫేర్, మరోవైపు పెట్టుబడులు, మౌలికసదుపాయాల కల్పన వంటి అన్ని రంగాలలో ముందున్నాము. సమయాభావం వలన మొత్తం చెప్పలేకపోతున్నాను. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పని రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమని తెలియజేస్తున్నాను. గత ఐదు సంవత్సరాలుగా బడ్జెట్ ప్రవేశపెడుతున్న మా ఉమ్మడి కర్నూలు జిల్లా మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్‌గారికి అభినందనలు తెలుపుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ షేక్ మహ్మద్ ముస్తఫా (SRI SHAIK MOHAMMAD MUSTAFA) (గుంటూరు తూర్పు): అధ్యక్షా, నాకు చిన్నప్పటి నుండి ఎమ్మెల్యే అవ్వాలనే కోరిక ఉండేది, గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేను చేశారు, అదేవిధంగా ఈ సభలో ఇవి నా చివరి పలుకులు, రేపటి నుండి ఇక్కడికి రాలేను. మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ఎవరూ చేయలేనటువంటి విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చారు. రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి జగన్మోహన్‌రెడ్డిగారు నా కూతురికి అవకాశం ఇచ్చారు. నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు గుంటూరు జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ముస్లిం మైనారిటీలకు సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్ చేయలేకపోయినా మన ముఖ్యమంత్రిగారు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా న్యాయం, ధర్మం కాపాడిన వ్యక్తి మన ముఖ్యమంత్రిగారు. ఎందుకు న్యాయం, ధర్మం అని అన్నానంటే ఎంతో మంది ముఖ్యమంత్రులను మనం చూశాము, కానీ చూసినా కూడా ఈ రాష్ట్ర ప్రజలకు ఇళ్లస్థలాలు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు, రాబోయే తరాల వారి కోసం పునాదులు వేస్తున్న ముఖ్యమంత్రిగారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగు నింపడానికి ఆయన చేస్తున్న కృషి గొప్పది. మన ముఖ్యమంత్రిగారికి, నా తోటి సహచర ఎమ్మెల్యేలకు, అధికారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, 2024 సాధారణ ఎన్నికల దృష్ట్యా ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలపరిమితి తరవాత రాబోయే మూడు నాలుగు నెలల ప్రభుత్వ అవసరాల కోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. అందులో రెవెన్యూ రాబడి ₹2,05,352కోట్లు, అందులో కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పన్నులు ₹49,286కోట్లు. అదేవిధంగా పన్ను ఆదాయం ₹1,09,00,537కోట్లు. Non-tax revenue is ₹14,400crores, grants-in-aid is ₹32,127crores, capital receipts open market loans is ₹71,000crores, loans from Government of India ₹6,164crores, total receipts (మొత్తం రాబడి) is ₹2,86,389.27crores, revenue expenditure ₹2,30,110.41Crores, capital expenditure ₹30,530.18crores.

అధ్యక్షా, ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టేటప్పుడు వీటి గురించి క్లుప్తంగా చెప్పడం జరిగింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కేవలం మూడు నాలుగు మాసాల కోసం ప్రవేశపెడతారు, ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పూర్తి బడ్జెట్ ప్రవేశపెడుతుంది. బడ్జెట్ ప్రసంగంలో ఎక్కువగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గురించి కాకుండా ఈ ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎటువంటి పరిపాలన అందించింది, ముఖ్యంగా దాని ఔట్‌కమ్ ఏమనేది క్లియర్‌గా వివరించడం జరిగింది. గౌరవ సభ్యులు కరణం ధర్మశ్రీ సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను కోట్ చేస్తూ వివరించడం జరిగింది. మన విధానాలలో అతి ముఖ్యమైనది భూభద్ర ఆంధ్ర. గత వంద సంవత్సరాల నుండి ఎవరూ టేకప్ చేయలేదు. ఈ ఐదు సంవత్సరాల పరిపాలన ప్రజల పరిపాలన, ప్రజల కోసం పరిపాలన అని రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయడం కోసం బడ్జెట్ ప్రసంగంలో of the people, by the people, for the people అని చెప్పడం జరిగింది.

మ.1.20

అధ్యక్షా, దురదృష్టవశాత్తూ ప్రతిపక్ష సభ్యులు సభలో లేరు. కానీ మనం సమాధానం చెప్పాలంటే నిన్న బడ్జెట్ ప్రసంగం తరవాత మీడియాలో ఆయా పార్టీలకు చెందిన ముఖ్యమైన వాళ్లు మాట్లాడిన విషయాలకు ఈరోజు నేను సమాధానం చెబుతున్నాను. పీడీఎఫ్ ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వరరావు గారు మీడియాలో మాట్లాడుతూ వాస్తవ లెక్కలకు, ఈ బడ్జెట్‌కు చాలా వ్యత్యాసం అని చెప్పారు. ఏ విధంగా ఈ అభిప్రాయానికి వచ్చారో నాకైతే అర్థం కావడం లేదు. అయితే దీనికి సమాధానం చెబుతాను. 2018-19లో తెలుగుదేశం ప్రభుత్వ ఆఖరి బడ్జెట్‌లో ₹1,91,064కోట్లు బడ్జెట్ అంచనాలు చూపించారు. కానీ ₹1,63,960కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకా సులభంగా అర్థం కావాలంటే సుమారు ₹1,91,000కోట్లు బడ్జెట్ అంచనాలు చూపించి ₹1,64,000కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే ₹25,000కోట్లు తేడా ఉంది. అదేవిధంగా 2023-24లో ఈ ప్రభుత్వం సవరించిన అంచనాలు

ఇంచుమించు వాస్తవాలకు దగ్గరగా ఉన్నాయి. 2023-24కి గాను ₹2,79,279కోట్లు చూపిస్తే ₹2,75,276కోట్లు సవరించిన అంచనాల ప్రకారం ఖర్చు పెట్టాం. అంటే ₹2,80,000కోట్లలో ₹4,000కోట్లు మాత్రమే బడ్జెట్‌కి, వాస్తవ ఖర్చులకు తేడా ఉంది. కానీ గత ప్రభుత్వం ఇంచుమించు ₹25,000కోట్లు తేడా చూపించింది. కానీ వాళ్లు వాస్తవ లెక్కలకు, బడ్జెట్‌కి చాలా తేడా ఉందని అనడం చాలా సందర్భాల్లో చూస్తున్నాం. మీడియాలో ఉన్న బలంవలన వారు అవాస్తవాలు, అసత్యాలు తెలిసీ తెలియక చెబుతూ పబ్లిక్‌లోకి తీసుకువెళ్లాలని చాలా ప్రయత్నం జరుగుతోంది. వాస్తవానికి, ప్రతిపక్షం చేప్పేదానికి చాలా వ్యత్యాసం ఉంది.

అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి మీడియాలో మాట్లాడుతూ ఇది ఓటికుండ బడ్జెట్, వైకాపా ప్రభుత్వం చేతగానితనం వల్ల రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు భారీగా పెరిగాయి, వాస్తవ మూలధన వ్యయం తక్కువగా ఉంది అని చెప్పారు. భారతీయ జనతాపార్టీ వాళ్లు బడ్జెట్ గురించి కామెంట్ చేశారు కాబట్టి వాళ్లకు సమాధానం చెబుతున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు చూస్తే 2014-2019లో కేంద్ర ప్రభుత్వ అప్పు 60శాతానికి పెరిగింది. 2019-2024లో కేంద్ర ప్రభుత్వ అప్పు 86శాతానికి పెరిగింది. అంటే compounded annual growth rate 2014-19లో కేంద్రప్రభుత్వ అప్పు 9.82శాతం పెరిగితే 2019-24లో13.27శాతం పెరిగింది. అంటే 2014-19 మధ్యలో కేంద్రప్రభుత్వ అప్పు ప్రతి సంవత్సరం ఇంచుమించు 10శాతం పెరుగుతుంటే 2019-24లో ఇంచుమించు 13.27శాతం పెరిగింది. 2014 నుంచి 2019 వరకు రాష్ట్ర ప్రభుత్వ అప్పు 126శాతం పెరిగింది. కానీ 2019 నుంచి 2024 వరకు 95శాతం మాత్రమే పెరిగింది. దీంట్లో రెండు అంశాలు గమనించాలి. కేంద్రప్రభుత్వం అప్పులు 60శాతం నుంచి 86శాతానికి పెరిగాయి. కానీ అదే సమయంలో రాష్ట్రప్రభుత్వం అప్పులు 2014 నుంచి 2019 వరకు 126శాతానికి అంటే రెట్టింపు పెరిగాయి. కానీ 2019 నుంచి 2024 వరకు కేంద్రప్రభుత్వం అప్పులు 86శాతం పెరిగితే రాష్ట్రప్రభుత్వం అప్పులు 95శాతమే పెరిగాయి. అంటే గత ప్రభుత్వంలో 126శాతం పెరిగితే ఈ ప్రభుత్వంలో 95శాతమే పెరిగింది. కానీ తెలుగుదేశం వాళ్లు మన ప్రభుత్వం ఎక్కువ అప్పు చేసిందని చెబుతున్నారు. ఏవిధంగా చూసుకున్నా అది అవాస్తవం. కేంద్రప్రభుత్వం అప్పులు 2014 నుంచి 2019 వరకు 9శాతం పెరిగితే ఆ పీరియడ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం అప్పు 18శాతం పెరిగింది. కేంద్రప్రభుత్వంతో పోలిస్తే రాష్ట్రప్రభుత్వ అప్పు రెట్టింపు శాతం పెరిగింది. 2019 నుంచి 2024 వరకు చూస్తే మన రాష్ట్రప్రభుత్వం అప్పు 14శాతం మాత్రమే పెరిగింది. అంటే 17శాతం అప్పటి ప్రభుత్వంలో పెరిగితే, ఇప్పటి ప్రభుత్వంలో 14శాతం మాత్రమే పెరిగింది. కానీ వాళ్లు ఈ ప్రభుత్వం అప్పులు ఎక్కువ చేసిందని చెబుతారు. అంటే తెలుగుదేశం వాళ్లకి ఒక పద్ధతి ఉంది. చెప్పగా చెప్పగా అబద్ధం నిజమవుతుందని, గోబెల్స్ ప్రచారం వాళ్ల పార్టీలోనే, వాళ్ల స్ట్రక్చర్‌లోనే ఉన్నట్లు కనబడుతున్నది. వాళ్ల పార్టీ సీనియర్స్ కూడా ప్రైవేటుగా మాట్లాడుతున్నప్పుడు మా సిద్ధాంతమే అంత, మేము చెప్పగా చెప్పగా అబద్ధం నిజమవుతుందని వారు చెబుతుంటారు. వాళ్లకు మొహమాటం కూడా ఉండదు.

అధ్యక్షా, ఫిస్కల్ పారామీటర్స్ చూస్తే 2014-15 నుంచి 2018-19 వరకు వాస్తవంగా అప్పు చేయగలిగిన పరిమితి 3శాతం ఉంటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 4.03శాతం చేసింది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత యావరేజ్‌గా మనకు పరిమితి 3.9శాతం ఉంటే 3.9శాతమే చేయడం జరిగింది. కానీ వాళ్లకు 3శాతమే పరిమితి ఉంటే వాళ్లు 4శాతం చేశారు. ఎందుకు మనకు పరిమితి పెరిగిందంటే 2019, 2020, 2021లలో కొవిడ్ వలన దేశానికి, రాష్ట్రాలకు పరిమితి పెంచడం వలన మనకు కూడా పరిమితి పెరిగింది. ముఖ్యమైన విషయం ఏమిటంటే రెండు సంవత్సరాలు కొవిడ్ ఉండి కూడా మనం అప్పులు తక్కువ చేశాము, అప్పుశాతం కూడా తక్కువ చేశామని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, సీపీఐ, సీపీఎమ్ పార్టీలు వైకాపా ఎన్నికల కరపత్రంలా బడ్జెట్ ఉందని చెప్పారు. మనం మొదటి నుంచీ చెప్పేది అదే. మన మేనిఫెస్టో మనకు ఒక గ్రంథమని చెబుతున్నాం. రెండు ప్లస్ రెండు నాలుగవుతుంది అంటే దాంట్లో కొత్తదనమేముంది? రెండు ప్లస్ రెండు నాలుగే అవుతుంది. వాళ్లకు మనకు వ్యత్యాసం ఏమిటంటే వాళ్లు ఎన్నికలప్పుడు మేనిఫెస్టో ఇస్తారు. తరవాత మేనిఫెస్టోని మరచిపోతారు. కానీ ఎన్నికలప్పుడు ఏదైతే మేనిఫెస్టోలో ఉంటుందో అదే మనకు బడ్జెట్ అవుతుందని చెబుతున్నాం. అంటే అర్థమేమిటంటే మనం చక్కగా మన మేనిఫెస్టోని బడ్జెట్‌లోకి తీసుకువచ్చామని మనకు సీపీఐ, సీపీఎమ్ వాళ్లే సర్టిఫికేట్ ఇస్తున్నారు. వాస్తవానికి ఈ రెండూ పార్టీలకు మనం థ్యాంక్స్ చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ः మీరు రెండు ప్లస్ రెండు నాలుగంటున్నారు. వారు రెండు ఇంటూ రెండు నాలుగంటున్నారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH)ः కరెక్టు సార్. వాళ్లకు ఇంకొక బాధ్యత ఉంది. వాళ్లు మనకు ఏ ఉద్దేశంతో సర్టిఫికేట్ ఇచ్చారో గానీ మిగతా పొలిటికల్ పార్టీలను, పెద్ద పార్టీలను ప్రశ్నించాల్సిన బాధ్యత వారిపై ఉంది. వాళ్లు వైకాపాది ఎన్నికల కరపత్రం లాంటి బడ్జెట్ అంటున్నారు. అలాగే 2014లో చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఆరోజు ఈ పార్టీలు ఎందుకు తెలుగుదేశం పార్టీని ప్రశ్నించలేదు? వ్యవసాయ రుణమాఫీ జరిగిందా? ₹87,612కోట్లు రుణమాఫీ చేయవలసిన అవసరం ఉంది. వాస్తవానికి లక్షకోట్లకు పైగా అవుతుంది. కానీ short term loans చూసుకున్నా కూడా ₹87,612కోట్లకు గాను కేవలం ₹15,000కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రుణమాఫీ చేసేశామని అంటున్నారు. ఆరోజు ఎందుకు సీపీఐ, సీపీఎం వాళ్లు ప్రశ్నించలేదని గౌరవ సభ ద్వారా ప్రజలందరికీ తెలియచేస్తున్నాను. బాధ్యత కలిగిన ఆ రెండు పార్టీలకు కూడా తెలియచేస్తున్నాను.

మ.1.30

అదే విధంగా రైతులకు సున్నావడ్డీ రుణాలు ఇస్తామన్నారు. 2014లో చంద్రబాబునాయుడుగారు ₹11,595కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం ₹630కోట్లు మాత్రమే ఇచ్చారు. ఆరోజు మరి చంద్రబాబునాయుడుగారిని ఎందుకు ప్రశ్నించలేదు? మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ₹5000కోట్లు ఇస్తామన్న చంద్రబాబునాయుడు గారు ఏమీ ఇవ్వకుండా 2019 ఎన్నికలకు రెండు నెలల ముందు ₹500కోట్లు కేటాయించారు. అది కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో. దానిని ఎవరూ అడగలేదు. డ్వాక్రా రుణమాఫీ చేస్తాను, సున్నా వడ్డీ, అసలు మొత్తం నేనే కడతానన్న చంద్రబాబునాయుడు గారు డ్వాక్రా రుణం ₹21,500కోట్లు ఉండగా, ఒక్క రూపాయి కూడా మాఫీ చేయకపోగా రేపు ఎలక్షన్ అంటే ఈరోజు మహిళలకు పసుపు కుంకుమ పేరుతో మోసం చేయడానికి మరొక్కసారి ప్రయత్నం చేశారన్న విషయం నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సున్నా వడ్డీ రుణాలు₹3,036కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎందుకని ఆ విషయంపై సి.పి.ఐ, సి.పి.ఎం వారు ప్రశ్నించడం లేదు? కాపులకు ఐదు సంవత్సరాల్లో ₹5,000కోట్లు కేటాయిస్తామని చెప్పిన వ్యక్తి ఐదు సంవత్సరాల్లో కేవలం ₹1,340కోట్లు ఇచ్చారు. చేనేత రుణాలు, పవర్‌లూం రుణమాఫీ చేస్తామని చెప్పిన వ్యక్తి ఏమీ చేయకపోగా, చివర్లో అనంతపురంలో ₹111కోట్లు చేస్తానని ఒక అనౌన్స్‌మెంట్ మాత్రం ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ వచ్చి ఎంతో అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారు. నిరుద్యోగులకు 2014లో ₹1,000 నుండి ₹2,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన వ్యక్తి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోగా, ఎన్నికల ముందు ఇస్తానని అన్నప్పుడు ఎవరూ ఎందుకు ప్రశ్నించలేదు? వీళ్లా అభివృద్ధి చేసేది? మేము మహిళా మహారాణులు అని చెబుతున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రిగారు ఆ విధంగా భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో మహాలక్ష్మి స్కీము ఒకటి పెట్టారు. ఆడపిల్లలు పుట్టిన వెంటనే ₹25,000 డిపాజిట్ చేస్తామని చెప్పి పెళ్లివయసు వచ్చేసరికి రెండు లక్షలు అవుతుందని అన్నారు. ఒక్క రూపాయైనా డిపాజిట్ చేశారా? ఈవిధంగా పచ్చి అబద్ధాలు చెబితే బాధ్యతగల ఏ ఒక్క పార్టీ కూడా తెలుగుదేశం పార్టీని ప్రశ్నించలేదు. ఈనాడు మాత్రం మా ప్రభుత్వం అన్ని పనులు చేస్తున్నా "ఈ బడ్జెట్ వైకాపా ఎన్నికల కరపత్రం" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా ఇది మాకే సర్టిఫికేట్ కాబట్టి సంతోషపడదాము.

అధ్యక్షా, ఇంకొకరు అప్పు పరిమితి గురించి మాట్లాడుతూ గత ప్రభుత్వం ₹30,275కోట్లు అప్పు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం ₹69,716కోట్లు చేసిందని అన్నారు. మన పరిమితి ₹30,275కోట్లు ఉంటే, ₹69,716కోట్లు చేశాము. ఎవరికన్నా అలా వీలవుతుందా? బ్యాంకుకు వెళితే ₹50,000 లేదా లక్ష రూపాయలు లోన్ శాంక్షన్ చేస్తారు, అలాగని మనం పది లక్షలు డ్రా చేస్తే ఇస్తారా? బాధ్యతగలవారు ఈ విధంగా ఎలా మాట్లాడగరు? Letter dated 29th January, 2024, F.No.40 (1) PFS 2023-24 AP/OMB 87 total OMB allowed to the State Governments so far during the current year including the above amount would be ₹68,414 Crores. అంటే, ₹68,414 కోట్లు పరిమితి ఉందని పర్మిషన్ చూపిస్తున్నాము. అసలు వీటికి ఆధారాలు చూపించవలసిన అవసరం

లేదు. కానీ, వారు అడిగారని నేను చెబుతున్నాను. మనకు అనుమతి లేకుండా అప్పు దొరుకుతుందా? గత ప్రభుత్వ అప్పుతో పోల్చుకుంటే మా ప్రభుత్వం చేసింది చాలా తక్కువ. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 2014 నుండి మే, 2019నాటికి అప్పు రేటు 20.17శాతం. ఆ రోజు నుండి ఈరోజు జనవరి 2024 వరకూ ఇంచుమించు నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలకు గాను మేము చేసిన అప్పు రేటు 15శాతం. మా ప్రభుత్వం కంటే తెలుగుదేశం ప్రభుత్వం ఐదు శాతం ఎక్కువ అప్పు చేస్తే ఎవరూ ప్రశ్నించరు. మేము చేస్తే మాత్రం అప్పు, అప్పు అంటున్నారు. ఆశ్చర్యమేమంటే అధ్యక్షా, అప్పు చేశాము. కాదని అనడం లేదే. గత ప్రభుత్వం మాకంటే ఎక్కువ చేశారు. పేపర్లతో సహా రుజువులున్నాయి. మా ప్రభుత్వం చేసినది ప్రతి ఒక్కరికీ కనిపిస్తుంది. ఎవరికైతే ప్రభుత్వ సహాయం ఎక్కువగా అందాలో వారికి వివిధ పథకాల ద్వారా ఆ మొత్తం చేరుతోంది. పారదర్శకంగా చేస్తున్నాము. మేము కులం, మతం, రాజకీయం చూడడం లేదు. అందరికీ సహాయం చేరుతోంది. వాళ్ల విషయంలో ఒక్కటే అడుగుతున్నాను. మాకంటే ఎక్కువ అప్పులు చేశారు కాబట్టి, ఆ డబ్బులు ఎక్కడకి పోయాయని మేము ప్రశ్నించాలి. వాస్తవానికి ఎవరూ గట్టిగా అడగడం లేదు. కనీసం మేము అమ్మఒడి చూపించగలుగుతున్నాము. విద్యాదీవెన, వసతిదీవెన, రైతు భరోసా, గోరుముద్ద, సంపూర్ణ పోషణ చూపించగలము. వాళ్లు ఒక్కటంటే ఒక్కటి కూడా చూపించగలిగేది లేదు. మహాలక్ష్మి అని అమలుచెయ్యని పథకాన్ని, డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతులకు చేయనివి అన్నీ చేసేశామని చూపిస్తున్నారు. నిజంగా ఆధారాలతో చూపించగలిగేవి ఒక్కటీ లేదు. ఆ లెక్కలు కరక్ట్‌గా చూడాలి. ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయి? అప్పులు ఎక్కువగా చేశారు. వాళ్లవి ఒక్క స్కీము కనిపించడం లేదు. మేము వాళ్లకంటే తక్కువ అప్పు చేశాము. మేము ఖర్చుపెట్టినవి కళ్లారా కనబడుతున్నాయి. ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చిన అప్పులతోబాటు 22శాతం 2014 నుండి 2019 అప్పు పెరుగుదల ఉన్నది. మావి కేవలం 12శాతం అంటే గ్యారంటీ, నాన్-గ్యారంటీ రెండూ కలిపి వాళ్లకంటే పది శాతం తక్కువ పెరుగుదలతో అప్పు చేశాము. అయినా సరే వాళ్లు అప్పులు చేశారని అంటున్నారు.

అధ్యక్షా, ఇది ఉపయోగం లేని బడ్జెట్ అని ప్రతిపక్షాలవారు అంటున్నారు. అసలు ఉపయోగం నిర్వచనం ఏమిటో వారినే అడగాలి. ఉపయోగం లేకుండా ఇవన్నీ చేశామా? Agriculture, Marketing and Co-operationకు ₹11,689కోట్లు, బీసీ సంక్షేమానికి ₹19,226కోట్లు, సెకండరీ ఎడ్యుకేషన్‌కు ₹30,978కోట్లు, పౌర సరఫరాలకు ₹3,829కోట్లు కేటాయించాము. ఇవి ఉపయోగం కాదా? వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ₹17,916కోట్లు కేటాయించాము. గృహనిర్మాణానికి ₹7,062కోట్లు, నీటిపారుదలకు ₹12,038కోట్లు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ₹9,546కోట్లు, పంచాయతీరాజ్‌కు ₹15,767కోట్లు, సాంఘిక సంక్షేమానికి ₹8,735కోట్లు, రోడ్లు, భవనాల శాఖకు ₹9,186కోట్లు, గిరిజనాభివృద్ధికి ₹4000కోట్లు, మహిళా, శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమానికి ₹4,200కోట్లు కేటాయించాము. ఇవన్నీ ఉపయోగం అనిపించలేదా వారికి? సింపుల్‌గా ఉపయోగం లేని బడ్జెట్ అంటే అయిపోయింది. రైతు భరోసా పథకానికి ₹4,200కోట్లు, ధరల స్థిరీకరణకు ₹500కోట్లు, వైఎస్సార్

పెన్షన్ కానుక కింద కేవలం వెనుకబడిన తరగతుల వారికి ₹10,686కోట్లు, మన బడి నాడు-నేడు ₹3,000కోట్లు కేటాయించాం. కాపు సంక్షేమానికి ₹4,300కోట్లు కేటాయించాము. ఇవి ఉపయోగం కాదా అని నేను వారిని ప్రశ్నిస్తున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ఆసుపత్రులకు మాత్రమే ₹500కోట్లు, పిఎంఏవై అర్బన్ ₹5,975కోట్లు కేటాయిస్తే ప్రతిపక్షం వారు అన్యాయమైన కామెంట్స్ చేస్తున్నారు. పైగా బటన్ నొక్కి అప్పులపాలు చేస్తున్నామని అంటున్నారు. జగనన్న వసతిదీవెనకు ఇంచుమించు 25,17,245 మంది లబ్ధిదారులకు ₹4,270 కోట్లు ఖర్చు చేస్తుంటే చదువుల కోసం ఖర్చుపెడుతున్నాము. విద్యాదీవెనకు 26,98,778 మంది పిల్లలకు ₹11,901కోట్లు బటన్ నొక్కితే అది ఉపయోగం కాదా అని ప్రశ్నిస్తున్నాను.

మ.1.40

అధ్యక్షా, అమ్మఒడి కార్యక్రమం క్రింద 44,48,865 లక్షల మంది తల్లుల ఖాతాలకు అమ్మఒడి కార్యక్రమం క్రింద లబ్ధి చేకూరింది. అమ్మఒడి కార్యక్రమానికి ఇంతవరకు ప్రభుత్వం ₹26,000కోట్లు ఖర్చు చేసింది. ఇదంతా బటన్ నొక్కి డబ్బు వేస్ట్ చేస్తున్నట్లుగా అవుతుందా? వాళ్లే గతంలో పెద్ద మొత్తంలో అప్పు చేశారు, ఆ డబ్బు ఎక్కడికి పోయిందని మనం అడగాల్సిన ప్రశ్న. మేమే కాదు, ఇవాళ బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలైన సీపీఐ, సీపీఎం, బీజేపీ వంటి పార్టీలన్నీ ప్రతిపక్ష నాయకులను అడగాలి. కనీసం చూపించిన అప్పుకు ప్రస్తుత ప్రభుత్వం ఖర్చు చూపిస్తుంది, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూడా ప్రస్తుత ప్రభుత్వం చేసిన అప్పుకంటే అధికంగానే అప్పు చేసింది కదా! ప్రస్తుత ప్రభుత్వం చేసిన అప్పుల కంటే ఎక్కువ చేసిన అప్పులు ఎక్కడికి పోయాయని వాళ్లను అడగాల్సింది మరచిపోయి అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి, అమలుచేస్తోన్న ప్రభుత్వంపై బురదజల్లడం చాలా అన్యాయం.

అధ్యక్షా, వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం క్రింద ప్రభుత్వం ఇంచుమించు 66.50 లక్షల మందికి పెన్షన్ కానుక క్రింద ₹86వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇది కూడా ఉపయోగంలేని బటన్ నొక్కుడా? ఎంత అన్యాయంగా ప్రతిపక్షపార్టీ నాయకులు మాట్లాడుతున్నారో గమనించండి. మనం చేసే పని వాళ్లకు చేతకాక, చేయలేక, చేయకపోగా అదనంగా ఇటువంటి విమర్శలన్నీ కలిసికట్టుగా కూర్చొని కేవలం మీడియా బలం ఉందనే భావనతో, అహంకారంతో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కానీ వాళ్లు చెప్పే మాటలు వినేంతగా ప్రజలు అమాయకులు కారనే మేమంతా భావిస్తున్నాం.

అధ్యక్షా, నిన్న బడ్జెట్ ప్రసంగంలో testimonial చూపించడం జరిగింది. వాస్తవానికి ఏ ఒక్కరూ అతీతులు కారని చెప్పాను. ముసలి అవ్వ కథ నిన్న చెప్పాను. ఎప్పుడో భర్త చనిపోతాడు, ఉండే ఇద్దరు కూతుర్లు పెండ్లై అత్తారింటికి వెళ్లిపోతారు. గత్యంతరం లేక ముసలవ్వ దేవాలయాల దగ్గరకు వెళ్లి

యాచన చేస్తుంది. అటువంటి ముసలవ్వకు ఈరోజు ప్రభుత్వం భరోసా ఇచ్చి, సమాజంలో గౌరవంగా బతికేందుకు అవకాశం కల్పించడం తప్పా? కానీ ప్రతిపక్ష నాయకులకు మాత్రం అర్థంలేని ఖర్చుగా కనిపిస్తుంది. ఎంత అన్యాయంగా ప్రతిపక్ష నాయకులు బయట మాట్లాడుతున్నారో గమనించండి.

అధ్యక్షా, వైఎస్సార్ చేయూత కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 26,39,000మందికి ₹14వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. వాళ్ల ఆలోచన ప్రకారం ఇదీ నిరుపయోగమన్నట్లుగా ఉంది. వైఎస్సార్ ఆసరా పథకం క్రింద రాష్ట్రంలో ఇంచుమించు 79లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ₹25వేల కోట్లు ప్రభుత్వం లబ్ధిచేకూర్చింది. ఇది కూడా ప్రతిపక్ష నాయకుల లెక్కల ప్రకారం వేస్టేజ్‌గా చూపిస్తున్నారు. అన్యాయంగా వాళ్లు మాట్లాడుతున్నారు.

అంతేకాకుండా మరొక మాట కూడా ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. కార్పొరేషన్స్ అప్పులు చూపించడంలేదని వాళ్లు మాట్లాడుతున్నారు. కార్పొరేషన్స్ అప్పులు ఎవరు చూపించలేదు, ఎవరు చూపిస్తున్నారనే విషయాలు కూడా సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. కార్పొరేషన్స్ చాలా ఉన్నాయి. కానీ ఉదాహరణకు కొన్నింటిని ప్రస్తావిస్తాను.

అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరు మీద అప్పు ₹4వేల కోట్లు తీసుకుంది. అయితే ఆ కార్పొరేషన్‌కు సంబంధించిన మొత్తం 24 Annual Reports జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనం సభకు సమర్పించాం. అంటే 2014నుంచి కూడా మొత్తం వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న అప్పుకు సంబంధించి కూడా సభకు నివేదికలను సమర్పించాం. అదే విధంగా Andhra Pradesh Industrial Infrastructure Corporation క్రింద గత ప్రభుత్వంలో ₹2వేల కోట్లు అప్పు తీసుకున్నారు. 2014-15, 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21కు సంబంధించిన seven years Annual Reports జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సభకు సమర్పించాం. వాస్తవానికి వాళ్ల హయాంలో ప్రభుత్వం చేసిన అప్పుకు, ఆ కాలానికి సంబంధించిన Annual Reports కూడా మనమే టేబుల్ చేశాం.

అదే విధంగా Andhra Pradesh State Housing Corporation Limited పేరు మీద గత ప్రభుత్వం ₹1,903కోట్లు అప్పు తీసుకుంది. కానీ 2014-15, 2015-16, 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించిన Annual Reports సమర్పించలేదు. వాళ్లు సమర్పించని నాలుగు సంవత్సరాల వార్షిక నివేదికలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సభకు సమర్పించింది.

అదే విధంగా రైతు సాధికార సంస్థ ద్వారా రైతులను మోసం చేసేందుకు గత ప్రభుత్వం పూనుకుంది. చివరకు రైతుల దగ్గరకు బ్యాంకు అధికారులు వచ్చినట్లు, బీరువా తెరిచినట్లు, లాక్కొని పోతున్నట్లు ఆ సమయంలో బాబు గారు వచ్చి కాపాడినట్లుగా గతంలో ఫిల్మ్స్ చేసి 2014లో వాళ్లు

అందరినీ మోసం చేశారు. దాని వల్ల జరిగిందేమిటంటే, అంతకు ముందు రైతులు బ్యాంకు రుణం నిమిత్తం బ్యాంకు వద్దకుపోతే, మేనేజర్ రైతు మీద ఉండే నమ్మకాన్ని బట్టి అప్పు ఇచ్చే పరిస్థితి ఉండేది. కానీ గత ప్రభుత్వ పాలకులు చేసిన పనికి అప్పు తీర్చకపోగా Scale of finance పేరుతో శనగ, వరి పంటలకు పత్తి సాగుకు ఫలానా మొత్తం అప్పుగా ఇస్తామని చివరకు రైతులకు బ్యాంకు నుంచి అప్పు కూడా రానీయకుండా చేసిన ఘనత సాధించి పైగా రైతు సాధికార సంస్థ పేరుతో ₹2వేల కోట్లు అప్పుగా తెచ్చారు. 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించిన Annual Reports మనం సభకు సమర్పించాం. వాళ్లు సభ ముందు ఉంచాల్సిన రెండు ఆర్థిక సంవత్సరాల వార్షిక నివేదికలను మనం సభ ముందు ఉంచితే, కార్పొరేషన్స్ ద్వారా తీసుకున్న అప్పులకు సంబంధించిన వార్షిక నివేదికలను సభ ముందు ఉంచలేదని అహంకారంతో వాళ్లు మాట్లాడుతున్నారు. అందుకు కారణం మీడియా బలం. మీడియా బలం ఉంది కాబట్టి వాళ్లు ఏమి చెప్పినా, ఏమి చేసినా జరిపించుకుంటామనే ధీమాతో, అహంకారంతో వాళ్లు మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

ఏది ఏమైనా ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చాలా గర్వంగా చెప్పుకోగలుగుతోంది. ఐదు సంవత్సరాల ప్రభుత్వ పరిపాలన వలన, ముఖ్యమంత్రి గారి ఆలోచన వలన, వారు తీసుకున్న నిర్ణయాల వలన final outcome ఏమిటంటే, 2018-19లో 11శాతం స్థూల ఉత్పత్తి పెరుగుదలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో 14వ స్థానంలో ఉండగా, 2023కు వచ్చేసరికి ఇంచుమించు ఐదు సంవత్సరాల పాలనకు ముందే 16.20శాతంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్థూల ఉత్పత్తి పెరుగుదలలో భారతదేశంలో నాలుగవ స్థానానికి చేరిందని ఈరోజు గర్వంగా చెబుతున్నాం. (సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా వ్యవసాయరంగంలో సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు 2018-19లో 8.30శాతంతో 12వ స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాలుగు సంవత్సరాల పైచిలుకు పాలన చేసిన, అవలంబించిన విధానాల ప్రకారం, రైతులకు ప్రభుత్వం అందించిన పరిపాలన విధానం ప్రకారం 13 శాతం పెరుగుదలతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 12వ స్థానం నుంచి ఆరవ స్థానానికి చేరిన మాట నిజమని మీఅందరికీ తెలియజేస్తున్నాను.

అదే విధంగా గత ప్రభుత్వంలోని రెవెన్యూ రాబడి గురించి మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. నా అంత గొప్ప పాలన ఎవరూ చేయలేదని ప్రతిపక్ష నాయకుడు చెబుతుంటారు. ముఖ్యమంత్రి గారు మొన్న సభలో రెవెన్యూ రాబడి గురించి వివరించారు. కొత్త కొత్త స్కీమ్‌లతో చంద్రబాబు నాయుడు గారు ఏవిధంగా ప్రజల ముందుకు వస్తారు, ఏవిధంగా వాటిని తెస్తారనే వివరాలను ముఖ్యమంత్రి గారు స్పష్టంగా సభకు వివరించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ప్రజల ముందుకు తెచ్చి అమలు చేయడానికి వీలులేని, ఆస్కారంలేని మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు గత ప్రభుత్వంలో ఈనాటి ప్రతిపక్ష నాయకుడు ఇచ్చారు. మళ్లీ అదే ధోరణితో ఇప్పుడు ఎన్నికల ముందు

ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్నారు. కచ్చితంగా వారిని మోసపూరిత మాటలేనని చెప్పాలి. కానీ, హామీలు అమలుచేస్తాననే మాట మాత్రం చంద్రబాబు నాయుడు గారు చాలా సింపుల్‌గా చెబుతారు. వాస్తవానికి మాకు కూడా ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన కొంత మంది నాయకులతో స్నేహం ఉంది. వాళ్లు ఎయిర్‌పోర్ట్‌ల్లో, రైల్వే స్టేషన్స్‌లోనో మాకు కనబడుతుంటారు. వాళ్లు కనిపించినప్పుడు మేం వాళ్లతో ఇదే అడుగుతాం. అయ్యా, మేం ఇవన్నీ కార్యక్రమాలు చేసేటప్పుడు ఫస్ట్ వాళ్లేమన్నారంటే, 2019-20లో పథకాలు అమలుచేయడం వీలుకాదని అన్నారు, వాస్తవంగా చెప్పాలంటే, అన్ని పథకాలు, కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వంలోనే అమలైనాయి, ఇక చేసేదేమీ లేదని అన్నారు. 2019-20లో జగన్మోహన్ రెడ్డిగారు పాలనాపగ్గాలు చేపట్టారు. 2020-21కి వచ్చేటప్పటికీ ఈ సంవత్సరంతో అయిపోతుందిలే అన్నారు. మళ్లీ 2021-22 వచ్చేటప్పటికి అసలు వీలే కాదు, ఎట్లా పాలన చేస్తున్నారని అన్నారు. చివరకు 2023-24కు వచ్చేసరికి, latest Election Yearకు వచ్చేసరికి నేను వాళ్లను అడిగాను. వీలుపడదు, పథకాలు అమలుకావు, వృథా ప్రయాస అని ఎన్నో మాటలు మాట్లాడారు, చాలా పథకాలను మీ నాయకుడు అనౌన్స్ చేస్తున్నారు, అమలుకు ఎలా సాధ్యపడతాయంటే వాళ్లు చెప్పిన సమాధానం ''మీ నాయకుడికి, మా నాయకుడికి అదే తేడా'' అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నాతో చెప్పారు. వాళ్ల పేర్లు చెబితే బాగుండదు. వాళ్లు నాతో అన్న మాటలు, ''మా నాయకుడు ఊరికే చెబుతాడు, ఎలక్షన్ తరవాత ఎత్తివేస్తాడు, మీ నాయకుడు అట్లా కాదు కదా, చెబితే చేయాలి కదా!'' అని చెప్పారు. (సభ్యులు బల్లలు చరిచారు) ఇది వాస్తవం. ఎందుకంటే రైల్వేస్టేషన్లల్లో, ఎయిర్‌పోర్ట్‌ల్లో తెలుగుదేశం నాయకులతో పాత పరిచయాలు ఉంటాయి కదా, కలిసి మాట్లాడుకున్నప్పుడు వాళ్లు చెప్పిన మాటలనే నేను ప్రస్తావించాను.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ చంద్రబాబు నాయుడు గారు ప్రతి విషయంలో ఒకటే మంత్రం చెబుతారు. పోనీ మాతో కాదు కదా, మీరు ఎట్లా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అధికారంలోకి వచ్చాక అమలుచేస్తారని మేమడిగితే, వారు ఒకటే చెబుతారు. ''నాలో చాలా విజన్ ఉంది, నేను ఏదో ఒకటి చేసి సంపద సృష్టిస్తా, రాబడి పెంచుతా'' అని అంటారు. కరెక్టే అనుకుందాం. కొత్త వ్యక్తి వచ్చి నేను సంపద సృష్టిస్తానంటే, చెప్పలేం కానీ చంద్రబాబు నాయుడు గారు గత 40 సంవత్సరాల నుంచి టెస్ట్ చేసిన వ్యక్తి కాబట్టి ఆయన మంచి ప్రాయంలోనే ''మనసులోని మాట'' అనే పుస్తకాన్ని వ్రాసి అన్ని రకాలుగా ఆ పుస్తకంలో చెప్పారు. సంపద ఎలా సృష్టించాలనే అన్ని విషయాలను వారు తన పుస్తకంలో చెప్పారు. దానితో పాటు వారు 2014-19లో పాలన చేశారు. ఆ కాలంలో వారు చాలా విజనరీ, అనుభవం ఉంది, అసలు రాష్ట్ర రాజకీయాలే కాకుండా కేంద్ర రాజకీయాలను తన వేలి చుట్టుతో తిప్పిన వ్యక్తి కాబట్టి ఆయన ఆరు శాతం రెవెన్యూ రాబడిని పెంచగలిగారు. వారితో పోల్చుకుంటే మనకు అనుభవం లేదని, పాలన తెలియదని, అసలు పరిపాలన చేతకాదనేదే వారి భావన. కానీ మనం మాత్రం ఆయనంత గొప్ప మనిషిగా కాకున్నా ఆయన వారి హయాంలో ఆరు శాతం పెంచితే, మనం 16.70శాతం రెవెన్యూ రాబడిని పెంచామనే విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. (సభ్యులు బల్లలు చరిచారు). అయినప్పటికీ

ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు వేస్తారు కాబట్టి మనం సమాధానం చెప్పక తప్పదు. అన్నింటితో పాటు latest గా స్థూలోత్పత్తి చూసుకున్నట్లైతే, ముఖ్యంగా 2023-24కు సంబంధించిన Advance Estimates చూసుకుంటే, కేంద్ర ప్రభుత్వం 7.30శాతం స్థూలోత్పత్తిలో పెరుగుతుండగా, మనం కూడా సమానంగా ఇంకా కొంచెం అధికంగా 7.35శాతం స్థూలోత్పత్తిలో పెరుగుతున్నామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. వాళ్లు ఇంకో మాట కూడా చెబుతున్నారు. అధికారంలోకి వచ్చాక సంపద సృష్టించడంతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తామని చెబుతున్నారు.

మ.1.50

ఈరోజు ఉదయం సచివాలయంలోని రెండవ బ్లాక్‌కు వెళ్లాను. సంపద సృష్టించడంతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తామని చెప్పుకునే గత ప్రభుత్వం నిర్మించిన సచివాలయ భవనాలకు కిటికీలు లేవు, నడుస్తుంటే కింద బండలు కదులుతున్నాయి. కాలి కింద ప్రతి బండ కదులుతోంది. ఈ విషయాన్ని చాలామంది కూడా ఇదివరకే గమనించి ఉంటారు. మొదటి అంతస్తులోని వాష్‌రూమ్‌కు వెళితే ఎక్కడా కనిపించని విధంగా వాష్‌రూమ్‌కు మధ్య ఎక్కువ దూరం లేకుండా అన్నీ కలిసికట్టుగా సచివాలయంలోని బ్లాక్‌లలో కనిపిస్తున్నాయి. ఇవే కాదు యాంటీరూమ్‌కు వాష్‌రూమ్‌కు వెంటిలేషన్ ఒకేచోట కనెక్ట్ చేయబడింది. సంపద సృష్టించామని చెప్పుకుంటున్న గత ప్రభుత్వం నిర్మించిన కట్టడాలు ఇలా ఉన్నాయి.

గత ఐదు సంవత్సరాల నుండి ఈ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం నాకు కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, సభాపతిగా తమకు, సహచర శాసనసభ్యులకు, ఆర్థిక శాఖాధికారులకు తమద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రస్తుత సభలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించాలని గౌరవ సభ్యులను తమద్వారా కోరుతున్నాను. జైహింద్.

MR.SPEAKER: The motion moved by the Minister is before the House.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the amount in advance in respect of the essential expenditure for the part of the financial year 2024-25 are Granted.

2023-2024 కోసం రెండవ బ్యాచ్ ఖర్చుల అనుబంధ అంచనాలు

SECOND BATCH OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2023-2024

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for grant of Supplementary Estimates.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.15,655,00,75,000/- for further expenditure for the Second Batch of Supplementary Estimates in the financial year 2023-2024 as per the Heads of Demands shown in the Notice dated 7th February, 2024".

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.15,655,00,75,000/- for further expenditure for the Second Batch of Supplementary Estimates in the financial year 2023-2024 as per the Heads of Demands shown in the Notice dated 7th February, 2024".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Second Batch of Supplementary Estimates in the financial year 2023-2024 are Granted.

MR.SPEAKER: All the papers in the Supplementary agenda are deemed to have been laid.

2024-2025 వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్) (ఓట్ ఆన్ అకౌంట్)

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) (VOTE ON ACCOUNT) FOR 2024-2025:

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024, be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024, be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title

Please say 'aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

"The motion is carried and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for passing the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

“That the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024, be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Appropriation Vote on Account Bill, 2024, be passed."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Appropriation Vote on Account Bill is Passed.

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for taking into Consideration of the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

“That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024, be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024, be taken into consideration."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to Vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for the Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

"The motion is carried and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Commercial Taxes, Legislative Affairs, Skill Development & Training to move the motion for passing the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

“That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024, be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2024, be passed."

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Andhra Pradesh Appropriation (No.2) Bill is Passed.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः గత నాలుగు దశాబ్దాల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో అమాత్యునిగా, న్యాయ, పురపాలక, పట్టణాభివృద్ధి, సమాచార, పౌరసంబంధాలు, పర్యాటకం, క్రీడలు, యువజన సర్వీసులు, ఎక్సైజ్ శాఖలు నిర్వహించాను. అయితే వాటన్నింటి కంటే ప్రత్యేకమైనది సభాపతి స్థానం. ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు శ్రీ ఆర్.లక్ష్మీనరసింహ దొర, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు శ్రీ టి.సత్యనారాయణ, శ్రీమతి కె.ప్రతిభా భారతి గారి తరవాత మళ్లీ శ్రీకాకుళం జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా సేవలు అందించే అరుదైన అవకాశం నాకు లభించింది. నన్ను సభాపతిగా ఎన్నుకున్నందుకు ఈ సభలోని ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మ.02.00

ఎన్నికయ్యే వరకూ నా జిల్లా, నా నియోజకవర్గమనే భావన. ఒకసారి ఈ పీఠంపై ఆసీనమైన తరవాత అలాంటి భావనలన్నీ తొలగిపోయాయి. ప్రాంతం, విపక్షం అన్న విపక్ష లేదు. అందరినీ సమదృష్టితో చూశాను. నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాను. నా దృష్టిలో శాసనసభ్యుడంటే కేవలం ఒక వ్యక్తి కాదు. తన నియోజకవర్గంలోని వేలాది మందికి ప్రతినిధి. వారి గళాలు ఒక్కటై సభ్యుని స్వరంగా సభలో వినిపిస్తుంది. అందుకే సభ్యులందరికీ తమ వాణి వినిపించే అవకాశం కల్పించాను. కొత్తగా ఎన్నికైన సభ్యులను, మహిళా సభ్యులను ప్రోత్సహించాను. ప్రతిపక్ష సభ్యులకు సమాన అవకాశాలు కల్పించాను. ప్రశ్నోత్తరాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాను. సభ్యుల ప్రశ్నల ద్వారా అనేక ప్రజా సమస్యలు సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి వస్తాయి. వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయాన్ని గుర్తుచేస్తూ సభకు జవాబుదారీగా ఉండేలా చేయడంలో కృతకృత్యుడినయ్యానని భావిస్తున్నాను. ప్రశ్నోత్తరాలలోనే కాకుండా సభ్యులు జీరో అవర్‌లో సైతం లేవనెత్తిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేలా, వాటిపై ప్రభుత్వం స్పందించేలా కృషి చేశాను. నేను సభాపతిగా ఉన్న సమయంలో కాంట్రాక్టు ఉద్యోగుల సేవల క్రమబద్ధీకరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమ్మిళిత అభివృద్ధి బిల్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయాల బిల్లు, ఆంధ్రప్రదేశ్ దిశ మహిళలు, చిన్నారులపై నిర్ధిష్ట నేరాలకు ప్రత్యేక న్యాయస్థానాల బిల్లు వంటి ఎన్నో బిల్లులు సభ ఆమోదం పొందాయి. ప్రజోపయోగమైన ఎన్నో విషయాలను లఘు చర్చ ద్వారా చర్చించాం. కీలక అంశాలపై ప్రత్యేక తీర్మానాలను సభ ఆమోదించింది.

అదే సమయంలో విపక్షసభ్యుల అనుచిత ప్రవర్తనకు బాధితునిగా కూడా మారాను. భిన్నాభిప్రాయాలు ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరం. Dissent is the essence of the democracy అని బలంగా నమ్మాను కనుకనే ప్రతిపక్ష సభ్యుల విమర్శలు, విసుర్లు ఓపికగా భరించాను.

ప్రజాస్వామ్యానికి ప్రతిపక్షం అవసరమని సంయమనంతో వ్యవహరించాను. అయితే పరిధి మీరి విపక్షసభ్యులు చేసిన వికృత విన్యాసాలు నన్నెంతగానో బాధించాయి, బాధితుడిని చేశాయి. అర్థవంతమైన చర్చల ద్వారా తమ అభిప్రాయాన్ని సభకు, తద్వారా ప్రజలకు వినిపించాల్సింది పోయి విపక్షసభ్యులు పదే పదే వెల్‌లోకి దూసుకువచ్చి నా పోడియంను చుట్టుముట్టారు. విధులు నిర్వర్తించడంలో నాకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించారు. అంతటితో ఆగక కాగితాలు చించి నాపై విసిరారు. దీని ద్వారా వారు నన్ను మాత్రమే కాదు, అత్యంత ఉత్కృష్టమైన ఈ సభాపతి స్థానాన్ని కూడా అవమానించారు. రాజ్యాంగబద్ధమైన ఈ పదవిని అవహేళన చేశారు. ఇలా చేయడం ద్వారా తమ నిరసన గళం వినిపించగలమనుకుంటే వారు పొరపడినట్లే. వాస్తవానికి వారు తమ స్థాయిని తగ్గించుకున్నారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ప్రజల దృష్టిలో శాసనసభ స్థాయిని తగ్గించారు. ఇతర వ్యవస్థలు శాసన వ్యవస్థను తక్కువగా భావించే స్థాయికి చేర్చారు. ఇది అత్యంత దురదృష్టకరమైన పరిణామం. ఇలాంటి వైఖరిపై రాజకీయపక్షాలు, సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. సభ గౌరవమర్యాదలు, ఔన్నత్యం తగ్గకుండా వ్యవహరించాలని, లేకుంటే వ్యవస్థ హుందాతనాన్ని కాపాడడానికి కఠిన చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి వస్తుందని గ్రహించాలి. నాకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదు. సభ సక్రమంగా సాగడం కోసమే కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి వచ్చింది. ఈ ఐదు సంవత్సరాలు నాతో కలిసి పనిచేసిన ఉపసభాపతులు కోన రఘుపతిగారికి, కోలగట్ల వీరభద్ర స్వామిగారికి, రాష్ట్ర శాసనమండలి సచివాలయ సెక్రటరీ జనరల్, ఇతర అధికారులు, సిబ్బందికి నా కృతజ్ఞతలు. నమస్కారం.

(సభ్యులు బల్లలు చరిచారు)

గణాంకాల పట్టిక (STATISTICS)

MR.SPEAKER: Now, I would like to present the current session statistics.

FIFTEENTH ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY STATISTICS FOR THE TWELFTH SESSION FROM 06.02.2024 TO 08.02.2024

1.	No. of days for which the Assembly sat	:::	03
2.	No. of Hours for which the Assembly worked	:::	10 Hrs. 02 Mts
3.	Starred Questions answered only	:::	Nil
4.	Speeches made by the Members	:::	20
5.	No. of Bills Introduced	:::	09
6.	No. of Bills Passed	:::	09

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 08.02.2024

1. YSR Congress Party	:::	151
2. Telugu Desam Party	:::	22
3. Janasena Party	:::	01
4. Vacant	:::	01
Total	**:::**	**175**

MR. SPEAKER: With the consent of the House, the House is adjourned *sine die.*

(The House then adjourned at 2:05 p.m. *sine die*.)

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”